తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం
07 నవంబర్ 2026
పేజీలు : 8
Follow :

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి



వార్తా లోపలి పేజీలో

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి కోర్సులో 50 సీట్లు మాత్రమే.. రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ నవంబర్ 18

పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ నియామక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆధ్వర్యంలో టాస్క్ సమన్వయంతో ఈ శిక్షణ,ఉద్యోగ నియామక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.యువతకు ప్రస్తుత పరిశ్రమలు, సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, శిక్షణ అనంతరం తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. డాటా అనలిస్ట్ కోర్సులో 3 నెలల పాటు, రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులో 30 రోజుల పాటు, పేగా ఆన్లైన్ కోర్సులో 3 నెలల పాటు శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మెగా మార్ట్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అందించే కోర్సు ఫీజు, శిక్షణ మరియు ఉద్యోగ నియామక సహకారం (ప్లేస్మెంట్ సపోర్ట్) పూర్తిగా ఉచితమని, అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.599 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక వైపున ఉన్న ఐఐఐఐ రీజినల్ సెంటర్, పెద్దపల్లికి నేరుగా వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి కోర్సుకు 50 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా నమోదు చేసుకోవాలని,రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 18-11-2026 అని మరిన్ని వివరాల కోసం 90595 06807, 80966 59481 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో కోరారు.

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి: కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ప్రతి కోర్సులో 50 సీట్లు మాత్రమే.. రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ నవంబర్ 18

పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :



పెద్దపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఉచిత నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ నియామక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా ఉపాధి కల్పన అధికారి ఆధ్వర్యంలో టాస్క్ సమన్వయంతో ఈ శిక్షణ,ఉద్యోగ నియామక కార్యక్రమాలను చేపడుతున్నట్లు పేర్కొన్నారు.యువతకు ప్రస్తుత పరిశ్రమలు, సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, శిక్షణ అనంతరం తగిన ఉద్యోగ అవకాశాలు కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించినట్లు తెలిపారు. డాటా అనలిస్ట్ కోర్సులో 3 నెలల పాటు, రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులో 30 రోజుల పాటు, పేగా ఆన్లైన్ కోర్సులో 3 నెలల పాటు శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు.రిటైల్ సేల్స్ అసోసియేట్ కోర్సులో శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు మెగా మార్ట్ వంటి ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా అందించే కోర్సు ఫీజు, శిక్షణ మరియు ఉద్యోగ నియామక సహకారం (ప్లేస్మెంట్ సపోర్ట్) పూర్తిగా ఉచితమని, అభ్యర్థులు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.599 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.పెద్దపల్లి జిల్లాలోని ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వెనుక వైపున ఉన్న ఐఐఐఐ రీజినల్ సెంటర్, పెద్దపల్లికి నేరుగా వెళ్లి తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు.ప్రతి కోర్సుకు 50 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నందున ఆసక్తి ఉన్న అభ్యర్థులు త్వరగా నమోదు చేసుకోవాలని, రిజిస్ట్రేషన్‌కు చివరి తేదీ 18-11-2026 అని మరిన్ని వివరాల కోసం 90595 06807, 80966 59481 ఫోన్ నంబర్లను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆ ప్రకటనలో కోరారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కౌన్సిలర్ ప్రదీప్

సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :



సీజనల్ వ్యాధుల పట్ల ఏడవ వార్డు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వార్డు కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ సూచించారు.శుక్రవారం ఏడవ వార్డులో పర్యటించి బ్లీచింగ్ పౌడర్ చేయించారు. అంతేకాకుండా నీటి నిలువలను గుర్తించి ప్రజలకు పలు సూచనలు చేశారు.సీజనల్ వ్యాధులు రాకుండా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు వరప్రదీప్ తెలిపారు.

గోదావరి పుష్కరాల నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :



2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గోదావరి పుష్కరాలు-2027 నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపట్టాల్సిన ఏర్పాట్లు, శాఖల వారీగా రూపొందించాల్సిన ప్రతిపాదనలపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు బి. శ్రీరాములు, జె. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు నిర్వహించనున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి పెద్దపల్లి జిల్లాలో చేపట్టాల్సిన అన్ని ఏర్పాట్లపై ప్రతి శాఖ సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన పనులు, వాటికి అవసరమయ్యే నిధులు, అంచనా వ్యయం, అవసరమైన సిబ్బంది వివరాలతో కూడిన సమగ్ర నివేదికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు.పుష్కర ఘాట్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ,మరుగుదొడ్ల ఏర్పాటు,విద్యుత్ దీపాలు,రహదారుల అభివృద్ధి,రవాణా సౌకర్యాలు,పార్కింగ్ స్థలాల ఏర్పాటు తదితర అంశాలపై సంబంధిత శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.పుష్కరాల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని

పోక్సో కేసులో నిందితుడికి 15 ఏళ్ల జైలు శిక్ష

చిన్నారిపై లైంగిక దాడి..

- ○నిందితుడికి 15 ఏళ్ల కఠిన కారాగార శిక్ష
- ○రూ.5 వేల జరిమానా విధించిన ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం
- ○పోలీసుల పకడ్బందీ దర్యాప్తుతో బాధితురాలికి న్యాయం..

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనంసాక్షి)



చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన పోక్సో కేసులో నిందితుడికి కామారెడ్డి ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం 15 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5 వేల జరిమానా విధించింది. తాడ్వాయి పోలీసులు పకడ్బందీగా దర్యాప్తు చేపట్టి, పక్కా సాక్ష్యాధారాలను న్యాయస్థానంలో ప్రవేశపెట్టడంతో నిందితుడికి శిక్ష పడింది.2022 జూన్ 12న తాడ్వాయి ప్రాంతానికి చెందిన తొమ్మిదేళ్ల బాలికకు చాక్లెట్ ఆశ చూపి, మాయమాటలతో తన ఇంటికి తీసుకెళ్లిన మంగళి చిన్న గంగాధర్ (49) లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు తాడ్వాయి పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేశారు. అనంతరం బాధితురాలు, కుటుంబ సభ్యులు, ఇతర సాక్షులను విచారించి, వైద్య నివేదికలతో సహా కీలక ఆధారాలను సేకరించి న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశారు.కేసును విచారించిన ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థాన జిల్లా న్యాయమూర్తి ముక్తిదా నేరం రుజువైనట్లు నిర్ధారించి నిందితుడికి 15 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

పోలీసు అధికారులకు ఎస్పీ అభినందనలు

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఐపీఎస్ మాట్లాడుతూ చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడే వారిని చట్టం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టదని స్పష్టం చేశారు. బాలల భద్రత, రక్షణ పోలీసుల ప్రథమ ప్రాధాన్యత అని పేర్కొన్నారు. కేసు దర్యాప్తులో కృషి చేసిన అప్పటి తాడ్వాయి ఎస్‌హెచ్‌ఓ అంజనేయులు, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ నరేష్, డీఎస్పీ శ్రీనివాసరావు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ మనోజ్ఞ, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ పండరి, కోర్టు కానిస్టేబుల్ దేవిచంద్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలి

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు
- జనవరి మొదటి వారంలోగా సమగ్ర శిక్ష, పీఎం శ్రీ నిధుల వినియోగం గరిష్ట స్థాయికి చేరాలి
- వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇసుక, సిమెంట్ రాయితీలను లబ్ధిదారులకు అందించాలి
- కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో జిల్లా పనితీరును మెరుగుపరచాలి
- విద్యుశాఖ పని తీరు,ఇందిరమ్మ ఇండ్లు,త్రాగు నీటి సరఫరా తదితర అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎస్



పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :

ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లాల పనితీరు మెరుగుపడాలని, విద్య,(వి బి గ్రామ్ జి)పథకం, చేయూత పింఛన్ల వెరిఫికేషన్, తాగునీటి సరఫరా,గృహ నిర్మాణ శాఖకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు.శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వివిధ ప్రభుత్వ పథకాల అమలు,నిధుల వినియోగం, లక్ష్యాల సాధనపై సీఎస్ సమీక్ష నిర్వహించారు. లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , అదనపు కలెక్టర్లు శ్రీరాములు, అరుణ శ్రీలి తో కలిసిజిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) నుంచి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ,సమగ్ర శిక్ష అభియాన్, పీఎం శ్రీ పథకాల నిధుల వినియోగాన్ని పూర్తి స్థాయిలో చేపట్టాలని సీఎస్ సూచించారు. జనవరి మొదటి వారంలోగా ఈ రెండు పథకాల నిధుల వ్యయాన్ని గరిష్టంగా 100 శాతానికి చేరేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి అదనపు నిధులు విడుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.పీఎం శ్రీ పథకం కింద మొత్తం రూ.538 కోట్ల నిధులు కేటాయించగా, ఇప్పటివరకు 10 శాతం నిధులు కూడా ఖర్చు చేయలేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 794 పాఠశాలలను పీఎం శ్రీ పాఠశాలలుగా ఎంపిక చేశామని, ఆయా పాఠశాలల్లో నిధుల వినియోగంతో పాటు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు, విద్యా ఫలితాల మెరుగుదలపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పీఎం శ్రీ నిధుల వినియోగంపై ముఖ్యమంత్రి ప్రతి 10 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.1,763 కోట్లు కేటాయించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటా రూ.960 కోట్లు ఉందని, ఇప్పటివరకు కేవలం రూ.79 కోట్లు మాత్రమే ఖర్చు చేయడం నిధుల వినియోగంలో ఉన్న పరిస్థితిని తెలియజేస్తోందని అన్నారు.సమగ్ర శిక్ష అభియాన్, వి బి గ్రామ్ జి పథకాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు, విద్యాసంస్థల్లో అదనపు తరగతి గదులు, అవసరమైన మరుగుదొడ్లు,ఇతర మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలన్నీ ముఖ్యమంత్రి డాష్‌బోర్డులో ఉన్నాయని, ప్రతి జిల్లా పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్లకు సూచించారు. కలెక్టర్ల పనితీరు వారి భవిష్యత్ కెరీర్‌పై ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు.ఈ ఏడాది పాఠశాల యూనిఫారాలు, విద్యార్థుల కిట్ల పంపిణీలో జరిగిన జాప్యాన్ని వచ్చే విద్యా సంవత్సరంలో పునరావృతం కాకుండా చూడాలని, విద్యా సంవత్సరం ప్రారంభంలోనే యూనిఫారాలు, కిట్లు అందేలా ముందస్తు కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు.వేసవి కాలం ముగిసే వరకు తాగునీటి సరఫరాకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సీఎస్ సంజయ్ జాజు సూచించారు. సింగూరు ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాలకు ప్రత్యామ్నాయ వనరుల ద్వారా నీటిని అందించేందుకు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాలకు ఇప్పటికే రూ.20 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు.మిషన్ భగీరథ పైప్‌లైన్లలో ప్రెజర్ వాల్వ్‌లను నిరంతరం పర్యవేక్షించాలని, నీరు వృథా కాకుండా చూడాలని, అక్రమ నీటి కనెక్షన్లు, అక్రమ ట్యాపింగ్ జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. వి బి గ్రామ్ జి పథకం అమలుపై మాట్లాడుతూ, నవంబర్ నెలలో ప్రస్తుతం రోజుకు సగటున 5.5 లక్షల మంది కూలీలు పనులు పొందుతున్నారని సీఎస్ తెలిపారు. గత రెండేళ్లతో పోలిస్తే ఉపాధి కల్పనలో గణనీయమైన పురోగతి సాధించామని పేర్కొన్నారు.దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రభుత్వం ప్రారంభించిన “మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి” కార్యక్రమంలో భాగంగా పూర్తయిన అన్ని ఇందిరమ్మ ఇళ్లకు కొత్త లోగోతో కూడిన స్టిక్కర్లు ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. కొత్తగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లలో నిర్వహించే వేడుకలను సోషల్ మీడియా ఖాతాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల రెండో విడతలో ఇప్పటివరకు కేవలం 43 వేల ఇళ్లకు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీలతో కలెక్టర్లు సమన్వయం చేసుకుంటూ ఇళ్ల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు.రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లు, మొదటి విడతలో మరో లక్ష ఇళ్ల మంజూరు ప్రక్రియ పెండింగ్‌లో ఉందని, వీటిని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఒక ఇందిరమ్మ ఇంటి నిర్మాణం ద్వారా సుమారు 10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని, గృహ నిర్మాణ కార్యక్రమం ద్వారా ఉపాధి కల్పనకు కూడా అవకాశం ఉందని తెలిపారు.ఇసుక ధరలు కొన్ని జిల్లాల్లో అధికంగా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక అందించే విషయంలో “మన ఇసుక -- 3మన వాహనం” యాప్‌ను సమర్థవంతంగా వినియోగించాలని సీఎస్ సూచించారు.ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక ఉచితంగా అందించాలని, రవాణా ఖర్చులు మాత్రమే వసూలు చేయాలని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడు ఇసుక ద్వారా పొందుతున్న ప్రయోజనాలను, ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సిమెంట్ బస్తాను రూ.230 చొప్పున సరఫరా చేయాలని, ఒక్కో బస్తాపై లబ్ధిదారుడికి రూ.100 ప్రయోజనం కలుగుతుందని, మొత్తం సుమారు రూ.50 వేల వరకు ప్రయోజనం అందే అవకాశం ఉందని తెలిపారు.సబ్సిడీ సిమెంట్ బస్తాల ద్వారా లబ్ధిదారులకు కలిగే ప్రయోజనం పూర్తిస్థాయిలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సీఎస్ సంజయ్ జాజు ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

- తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య డిమాండ్
- నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ సంపూర్ణ మద్దతూ

పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :

తెలంగాణ రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ ఎం)పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు తెలంగాణ ప్రజా ఫ్రంట్ పెద్దపల్లి జిల్లా కమిటీ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోందని జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య అన్నారు.శుక్రవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం అనేక దఫాలుగా ఆందోళనలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించకపోవడం విచారకరమన్నారు . 2024లో వేతన బకాయిల కోసం, కనీస వేతనాలు మరియు రెగ్యులరైజేషన్ కోసం ఉద్యోగులు ఆందోళనలు నిర్వహించారని,2026 ఫిబ్రవరిలో కూడా పెండింగ్ వేతనాలు, కనీస వేతనాల కోసం నిరసన తెలిపారు.అయినప్పటికీ నేటికీ ఉద్యోగులు తమ హక్కుల కోసం సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ మాట్లాడుతూ కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు వైద్య సేవలందించిన ఉద్యోగులు నేడు ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాల్లో పనిచేయడం అన్యాయం. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వీరికి తగిన వేతనాలు, ఆరోగ్య భద్రత, సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు..ఈ కార్యక్రమంలో
తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్,జిల్లా కమిటీ సభ్యుడు కె. రాజు,ఎన్ హెచ్ ఎం సంఘ నాయకులు స్కైలాబ్ రాణి,నర్మదా,రవళి,మేఘమాల,కొమురయ్య, శ్రావణ్ పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

వికసిత భారత్ యువజన పార్లమెంట్ 2027 స్టేట్ లెవల్ లో తృతీయ స్థానం సాధించిన గాయత్రి విద్యార్థిని

పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :

వికసిత్ భారత్ యువజన పార్లమెంట్-2027 గోదావరిఖనిలోని యూనివర్సిటీ పీజీ కళాశాలలో నిర్వహించిన వికసిత్ భారత్ యువజన పార్లమెంట్ -- 2027 కార్యక్రమంలో పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం యొక్క ప్రధాన అంశం “ఒకే దేశం-ఒకే ఎన్నికలు (వన్ నేషన్ వన్ ఎలక్షన్)”.ఈ సందర్భంగా కళాశాలకు చెందిన పది మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా చర్చల్లో పాల్గొని, భారతదేశంలో ఒకే దేశం-ఒకే ఎన్నికల విధానాన్ని అమలు చేయడం వల్ల కలిగే ప్రాముఖ్యత, ప్రయోజనాలు మరియు ఎదురయ్యే సవాళ్లపై తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.గాయత్రి విద్యార్థిని హరిప్రియ స్టేట్ లెవల్లో తృతీయ స్థానం సాధించారు.హరిప్రియను కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్ హరిప్రియకు అభినందనలు తెలిపారు.



విదేశీ భాషలలో ఉచిత ఫౌండేషన్ కోర్సులు

- జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి. రవి కుమార్



పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి)

తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్ అండ్ కెరీర్ కౌన్సెలింగ్ సెంటర్ హైదరాబాద్ ఆధ్వర్యంలో మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థుల నుండి జపనీస్, జర్మన్, ఫ్రెంచ్,కొరియన్ భాషలలో 45 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్సులలో ప్రవేశం పొందుటకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు లిజిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రవి కుమార్‌లి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులు, విదేశాలలో ఉద్యోగ అవకాశాలను పొందాలనుకునే అభ్యర్థులుకొరకు ఈ కోర్సులు ఉద్దేశించబడ్డాయని,పదవ తరగతి, ఇంటర్మీడియట్,డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని,అభ్యర్థులు తమ ఒరిజినల్ విద్యార్హత ధృవీకరణ పత్రాలు,ఒరిజినల్ ఆధార్ కార్డ్ (స్కానింగ్ ధృవీకరణ నిమిత్తం) ఇటీవల తీసుకున్న రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను సమర్పించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలోని అర్హత కలిగిన మైనారిటీ (ముస్లింలు, క్రైస్తవులు,సిక్కులు, జైనులు, పార్సీలు, బౌద్ధులు) అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుంటూ నవంబర్ 10, 2026 లోపు “తెలంగాణ మైనారిటీస్ స్టడీ సర్కిల్, ఇందిరా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రాంగణం, ఎం ఏ ఎం క్యాంపస్, ఇంటర్మీడియట్ బోర్డు వెనుక, శ్రీ బాలాజీ ఎన్‌క్లేవ్,గోషామహల్,నాంపల్లి, హైదరాబాద్ -500001నందు దరఖాస్తు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు.మరిన్ని వివరాలకు 040-23236112 90590500062 ఫోన్ నెంబర్లలో,డిఐఆర్‌సిటిఓఆర్ఎస్ డైరెక్టర్స్ ఎంసిసిసి తెలంగాణ జి మెయిల్ కం నందు అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంప్రదించవచ్చని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

లింగంపేట్ కె జి బి వి పాఠశాలలో బాలికల భద్రతపై ప్రత్యేక పరిశీలన

సేఫ్టీ & సెక్యూరిటీ టీమ్ క్షేత్రస్థాయి సందర్శన

లింగంపేట్ నవంబర్ 6(జనంసాక్షి)

లింగంపేట్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (ఐఉఎ) పాఠశాలలో బాలికల భద్రత, సంక్షేమం, వసతి సౌకర్యాలపై సేఫ్టీ & సెక్యూరిటీ టీమ్ ప్రత్యేక పరిశీలన నిర్వహించనట్లు బాలికల ఉన్నత పాఠశాలల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శోభారాణి తెలిపారు.ఈ సందర్భంగా హాస్టల్ భవన భద్రత, ప్రహరీ గోడల స్థితి, సీసీ కెమెరాల పనితీరు, రాత్రి వేళల్లో భద్రతా ఏర్పాట్లు, అగ్నిప్రమాద నివారణ చర్యలు, తాగునీటి సౌకర్యం, వంటగది పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, ప్రథమ చికిత్స (ఫస్ట్ ఎయిడ్) సౌకర్యాలను పరిశీలించామన్నారు .అనంతరం విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, వసతి సౌకర్యాలు, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. బాలికలకు సురక్షితమైన, ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.బాలికల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా సూచించారు.ఈ కార్యక్రమంలో సేఫ్టీ ఁ సెక్యూరిటీ టీమ్ సభ్యురాలు సరస్వతి, సీఆర్పీ సత్యనారాయణ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వాసంతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





మెండోరా లో వేగవంతం గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి

ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్

భీంగల్ నవంబర్ 6 జనంసాక్షి:

భీంగల్ మండలంమెండోరా గ్రామంలో నూతనంగా మంజూరైన 5 ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజను ఎంపీడీవో గంగుల సంతోష్ కుమార్ నిర్వహించారు.. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు..మొదటి దశలో 43 ఇండ్లు మంజూరు చేస్తే మొత్తం పూర్తి చేసినందుకు గ్రామ ప్రజా ప్రతినిధులను అభినందించారు..పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఒక వరమని, పేదలకు సొంతయింటి కల నెరవేరుతుందని తెలిపారు. లబ్ధిదారులు వెంటనే పనులు ప్రారంభించి త్వరితగతిన పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రమేష్ వార్డ్ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

రైతులను గొలుసు కాంతలతో మోసం చేస్తున్న దళారులు

- అధికారులు చర్యలు తీసుకోవాలి

- గొల్లపల్లి సర్పంచ్ కొత్తూరి స్వరూప రవి

సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మధ్య దళారులు గొలుసు కాంటాలు ఏర్పాటు చేసి రైతులను మోసం చేస్తున్నారని గొల్లపల్లి సర్పంచ్ కొత్తూరి స్వరూప రవి ఆందోళన వ్యక్తం చేశారు.ఐతురాజ్ పల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గొల్లపల్లి గ్రామ రైతుల పొలాలలో గొలుసు కాంటాలు ఏర్పాటు చేసి తూకంలో మోసం చేస్తున్నారని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు.ఇలాంటి దళారులపై చట్టరీతాతీసుకోవాలని సర్పంచ్ డిమాండ్ చేశారు.



ఘనంగా నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :

సామాజిక సేవకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అభిమానులు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ మూడవ వార్డు కౌన్సిలర్ కందునూరి సమతా కుమార్ ప్రధాన కార్యదర్శి గుడ్ల వెంకటేష్ నల్ల ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నల్ల జన్మదిన సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నల్ల మనోహర్ రెడ్డి నిత్యం సామాజిక సేవ కోసమే తన జీవితాన్ని అంకితం చేసి పేద ప్రజలకు అండగా ఉంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. నల్ల మనోహర్ రెడ్డి రానున్న రోజులలో ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు కోరారు.నల్ల ఫౌండేషన్ ద్వారా పెద్దపెల్లి నియోజకవర్గం కాకుండా పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నల్ల ఫౌండేషన్ సేవలు కొనసాగుతున్నాయని వారు స్పష్టం చేశారు. అందరితో కలివిడిగా ఉంటూ సౌమ్యంగా ఉండే నల్ల మనోహర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులు, నల్ల మనోహర్ రెడ్డి అభిమానులు మహిళలు రేణుక భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గోదావరి పుష్కరాల నిర్వహణకు పకడ్బందీ కార్యాచరణ రూపొందించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, అత్యవసర వైద్య సదుపాయాలు, అంబులెన్సులు, అగ్నిమాపక సేవలు,విపత్తుల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే గుర్తించి కార్యాచరణలో పొందుపరచాలని సూచించారు.పుష్కరాల విధుల నిర్వహణకు అవసరమైన అధికారులు, సిబ్బంది సంఖ్యతో పాటు వారికి కల్పించాల్సిన వసతి, భోజనం,రవాణా తదితర సౌకర్యాల వివరాలను కూడా ప్రతిపాదనల్లో స్పష్టంగా పేర్కొనాలని ఆదేశించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ పుష్కరాల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను ముందస్తుగానే ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని తెలిపారు.ప్రతి శాఖ తమ పరిధిలో చేపట్టాల్సిన కార్యక్రమాలు, అవసరమైన నిధులు, సిబ్బంది, వారికి కల్పించాల్సిన వసతుల పూర్తి వివరాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలను సోమవారం నాటికి తప్పనిసరిగా సమర్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ప్రతిపాదనల ఆధారంగా తదుపరి కార్యాచరణ రూపొందించి, పుష్కరాల నిర్వహణకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా అవునూరి రమేష్ ప్రమాణ స్వీకార మహోత్సవం

- హాజరైన మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,ఐల రమేష్

సుల్తానాబాద్,నవంబర్ 06(జనంసాక్షి) :

ఇటీవల శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన ఆవు నూరి రమేష్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ హాజరై ఆవునూరి రమేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నూతనంగా శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన అధ్యక్షులుగా రమణ స్వీకారం చేసిన ఆవు నూరి రమేష్ మాట్లాడుతూ భావన నిర్మాణ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు.శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘ భవనాన్ని నూతనంగా నిర్మాణం చేసేందుకు కృషి చేస్తానని, సంఘ భవనానికి 10 గుంటల ప్రభుత్వ స్థలాన్ని సాధించేందుకుగాను సంఘ కార్యవర్గ సభ్యులందరికీ సహకారంతో ప్రభుత్వ విప్ విజయ రమణారావు దృష్టికి తీసుకువెళ్లి సాధిస్తామని తెలిపారు. కార్మికులకు ప్రభుత్వం నుండి అందాల్సిన ప్రతి సంక్షేమ పథకాన్ని అమలు ఎ ం చ ట ం లో ముందుంటానని ఆవునూరి రమేష్ స్పష్టం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా కౌన్సిలర్ ఉట్ల వర ప్రదీప్ నూతన అధ్యక్షుని శాలువాతో ఎ . ం ం న ం గా సత్కరించారు.కాట్నపల్లి సర్పంచ్ ఓగుల పూజ రాజేందర్ నూతన అధ్యక్షుని శాలువాతో ఘనంగా సత్కరించారు.మాజీ జిల్లా పరిషత్ సభ్యులు ఐలరమేష్ అవునూరి రమేష్ ను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వినాయక భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు బొల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి ఆరేపల్లి రత్నం,ఉపాధ్యక్షులు న్యాతరి దేవేందర్ కుమార్,క్యా దాని రమేష్,ఎదుల్ల శంకరయ్య,సంతోష్ మేస్త్రి,కల్వల మహేష్,తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రీ ధన్వంతరి నారాయణ జయంతి వేడుకలు

పెద్దపల్లి,నవంబర్ 06(జనంసాక్షి) :



పెద్దపల్లి మండలం పెద్దకల్వల గ్రామంలో శ్రీ ఆదర్శ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీ ధన్వంతరి నారాయణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి జయంతి వేడుకలను వైభవంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు విష్ణు భక్తుల రవీందర్,ప్రధాన కార్యదర్శి నారాయణదాసు శ్రీనివాస్,సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రీ ధన్వంతరి నారాయణస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.సమాజంలో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు,కుల సంఘం ఐక్యత,అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ వేడుకల్లో నారాయణదాసు నర్సయ్య,నారాయణదాసు నంబయ్య,కొమరయ్య,రాజమల్లు,శ్రీనివాస్,వెంకటేష్,కుమార్,వివేక్ ,ప్రశాంత్,అజయ్,రాకేష్,నారాయణదాసు కుమారస్వామి,నాగసాగర్,శ్రీకాంత్,కుమార్,సోన్నాయిల వంశీకృష్ణ,అభిషేక్,కంది మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ అభివృద్ధి రథసారథి.. పోచారం శ్రీనివాసరెడ్డి!

◆వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు.. పేదల ఇళ్ల నుంచి విద్య, వైద్య రంగాల వరకు అభివృద్ధి ప్రస్థానం

◆నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్న పోచారం



బాన్సువాడ నవంబర్ 6 (జనంసాక్షి)

బాన్సువాడ: అభివృద్ధి అంటే మాటల్లో చెప్పడం కాదు.. ప్రజల అవసరాలను గుర్తించి వాటిని కార్యరూపంలోకి తీసుకురావడం. రైతు పొలానికి నీరు అందించడం నుంచి పేదవాడికి సొంతింటి కలను నెరవేర్చడం వరకు, విద్యార్థికి నాణ్యమైన విద్య, రోగికి మెరుగైన వైద్యం అందించడం వరకు ప్రతి రంగంలో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం కల్పించడమే ప్రజా ప్రతినిధి బాధ్యత. ఈ దిశగా బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రస్థానంలో ఎమ్మెల్యే, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాసరెడ్డి పేరు ప్రముఖంగా వినిపిస్తోంది.

వ్యవసాయమే వెన్నెముక.. రైతు సంక్షేమానికి ప్రాధాన్యం!

బాన్సువాడ నియోజకవర్గం వ్యవసాయ ప్రధాన ప్రాంతం కావడంతో రైతుల సంక్షేమం, సాగునీటి వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. నిజాంసాగర్ ప్రాజెక్టు, కాలువల వ్యవస్థ, చెరువులు, కుంటల అభివృద్ధి, సాగునీటి వనరుల పరిరక్షణ వంటి అంశాలపై దృష్టి సారిస్తున్నారు. రైతులకు సాగునీరు అందుబాటులో ఉండేలా పెండింగ్ పనులు పూర్తిచేయడం, వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. రైతు బాగుంటేనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయనే భావనతో వ్యవసాయ రంగానికి ప్రాధాన్యం కల్పిస్తున్నారు.

పేదల సొంతింటి కలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు!

నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ కార్యక్రమం చేపట్టారు. అర్హులైన పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే ఉద్దేశంతో ఇళ్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చారు. ముఖ్యంగా బాన్సువాడ లోని డబుల్ బెడ్‌రూం కాలనీల ద్వారా పేద కుటుంబాలకు నివాస సదుపాయం కల్పించడం గృహ నిర్మాణ రంగంలో కీలకమైన అంశంగా నిలిచింది.

విద్యారంగంలో కొత్త అవకాశాలు!

గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గించేలా విద్యాసంస్థల ఏర్పాటుకు కృషి చేశారు. కళాశాలలు, పాఠశాలలు, వసతి గృహాలు, నర్సింగ్ కళాశాల వంటి విద్యా సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పించారు. స్థానిక యువతకు విద్యతో పాటు ఉపాధి అవకాశాలు పెంపొందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

వైద్య రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం!

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వ వైద్య సేవల బలోపేతంపై దృష్టి సారిస్తున్నారు. బాన్సువాడ ఆసుపత్రితో పాటు వర్ని, కోటగిరి తదితర ప్రాంతాల్లో వైద్య సదుపాయాల మెరుగుదల, వైద్య పరికరాలు, మందులు, సిబ్బంది అందుబాటుపై అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యం ఇందులో ప్రధానంగా ఉంది.

రోడ్లు, రవాణా.. అభివృద్ధికి కీలక మార్గాలు!

గ్రామాల మధ్య రహదారుల అభివృద్ధి, పట్టణ రహదారుల విస్తరణ, రవాణా సౌకర్యాల మెరుగుదల వంటి అంశాలకు ప్రాధాన్యం ఉంది. బాన్సువాడ పట్టణంతో పాటు మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలను అనుసంధానించే రహదారుల అభివృద్ధి ప్రజల రాకపోకలకు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు ఉపయోగపడే అంశం.

పట్టణాభివృద్ధి.. మౌలిక వసతుల విస్తరణ!

బాన్సువాడ పట్టణంలో తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, మురుగునీటి కాలువలు, వీధి దీపాలు, అంతర్గత రహదారులు, చెరువుల అభివృద్ధి వంటి పనులు పట్టణ ప్రగతికి కీలకం. అమృత్ పథకం కింద నీటి సరఫరా వ్యవస్థ ఆధునికీకరణ, ఎల్లయ్య చెరువు అభివృద్ధి వంటి అంశాలు పట్టణ ప్రజల అవసరాలతో ముడిపడి ఉన్నాయి.

గ్రామీణ ప్రాంతాలకు కొత్త సదుపాయాలు!

ప్రతి గ్రామంలో పంచాయతీ భవనాలు, మహిళా సంఘాల భవనాలు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ ఉపకేంద్రాలు, అంతర్గత రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యం కల్పిస్తున్నారు. గ్రామీణ ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ కావాలనే లక్ష్యంతో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నారు.

మహిళా సంక్షేమం.. పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత!

కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి వంటి సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారు. మహిళా సంఘాల బలోపేతం, స్వయం ఉపాధి అవకాశాలు, మహిళలకు అవసరమైన భవనాల నిర్మాణం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

అభివృద్ధి పనులపై నిరంతర పర్యవేక్షణ!

కేవలం అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడమే కాకుండా, వాటి పురోగతిని పరిశీలించడం, అధికారులతో సమీక్షలు నిర్వహించడం, ప్రజల సమస్యలను తెలుసుకోవడం వంటి కార్యక్రమాల్లో పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొంటున్నారు. ఇటీవల వర్ని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వైద్య సేవలపై ఆరా తీయడం, కొయ్యగుట్ట ప్రాంతంలో అభివృద్ధి పనులపై దృష్టి సారించడం ఇందుకు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి.

సమగ్ర అభివృద్ధే అసలైన లక్ష్యం!

వ్యవసాయానికి సాగునీరు, రైతులకు అండ, పేదలకు సొంతిల్లు, విద్యార్థులకు విద్యావకాశాలు, ప్రజలకు మెరుగైన వైద్యం, గ్రామాలకు మౌలిక వసతులు, పట్టణానికి ఆధునిక సదుపాయాలు.. ఇలా అన్ని రంగాల అభివృద్ధి సమన్వయంతోనే బాన్సువాడ ప్రగతి సాధ్యమవుతుంది. ఇప్పటికే చేపట్టిన పనులను పూర్తి చేయడం, పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు సాధించడం, కొత్త అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం

భవిష్యత్తులో కీలకంగా మారనున్నాయి..

బాన్సువాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రస్థానంలో గత అనుభవం, ప్రస్తుత కార్యక్రమాలు, భవిష్యత్తు ప్రణాళికలను సమన్వయం చేస్తూ పోచారం శ్రీనివాసరెడ్డి ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వర్గానికి అభివృద్ధి ఫలాలు అందాలన్నదే ప్రజల ఆకాంక్షగా నిలుస్తోంది.



మెట్ల శిక్షణ హాజరైన అసిస్టెంట్ పిడి

వేల్పూర్ నవంబర్ 6 జనంసాక్షి

వేల్పూర్ మండల రైతు వేదిక యందు ఎంపీడీవో రఘురాం ఆధ్వర్యంలో బి బి జి రామ్ జి పథకంకు సంబంధించిన 18 గ్రామాల మేట్లకు అసిస్టెంట్ పిడి మోహన్, అధికారులు శిక్షణ ఇవ్వడం జరిగినది.శిక్షణలో భాగంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీ నుండి కూలీల సంఖ్యను బట్టి మేట్లను ఎంపిక చేయడం జరిగినది.వారికి బీబి జీ రాంజీ లో ఎన్ని రకాల పనులు ఉంటాయి ఆ పనులు ఏ విధంగా చేయించాలి,పనుల యొక్క కొలతలు ఏ విధంగా తీయాలి, జాబ్ కార్డులు ఏ విధంగా రాయాలి, మాస్టర్ నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి, హాజరు నిర్వహణ ఏ విధంగా చేయాలి,డిజిటల్ అటెండెన్స్ ఏ విధంగా తీసుకోవాలి అని మొదలైన అంశాల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది.మధ్యాహ్నం తర్వాత క్షేత్రస్థాయికి వెళ్లి క్షేత్రస్థాయిలో కొలతల నిర్వహణ ఏ విధంగా నిర్వహించాలి ప్రతి కూలికి 308 రూపాయలు రావాలి అంటే ఏ విధంగా పని చేయించాలి అని పూర్తి శిక్షణ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమానికి అసిస్టెంట్ పిడి మోహన్, వేల్పూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి రఘురాం,ఏపీవో అశోక్, టిఏలు సుఖేష్ , స్వరూప ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు అన్ని గ్రామాల మెట్లు పాల్గొనడం జరిగినది.

జిల్లా స్థాయి కోకో కోకో పోటీలకు ఎంపిక



భీంగల్ జనంసాక్షి నవంబర్ 6 భీంగల్ పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హై స్కూల్లో ఎస్. జి. ఎఫ్ భీంగల్ అర్బన్ స్థాయి కోకో అండర్ 17 బాలురు మరియు బాలికల ఎంపిక పోటీలు శుక్రవారం నాడు నిర్వహించారు. ఇందులో పట్టణంలోని వివిధ పాఠశాలల క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బాలురు 12 మంది బాలికలు 12 మంది చొప్పున ఎంపిక చేశారు. వీరు ఈనెల 10వ తేదీన ఆర్మూర్ మండలంలోని జి.ఖ.ఊ.సా పిప్రి లో జరిగే జిల్లాస్థాయి పోటీలలో పాల్గొంటారని భీంగల్ అర్బన్ ఇంచార్జ్ సదమస్తుల రమణ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భీంగల్ ఎం.ఈ.ఓ స్వామి పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి.నర్సారెడ్డి, ప్రధానోపాధ్యాయులు పి. సాయి చరణ్, అకౌంటెంట్ పి. హరికృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయులు నరేష్, గంగాధర్, సుమన్, లింగం, ప్రశాంత్, రాజశేఖర్, శిరీష తదితరులు పాల్గొన్నారు.

నట్టల నివారణ మందుల పంపిణీ

భీంగల్ నవంబర్ 6 జనం సాక్షి:

పశువుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా పిప్రి గ్రామంలో శుక్రవారం పశువులకు నట్టల నివారణ మందులు వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. భీంగల్ పశువైద్య ఆరోగ్య సిబ్బంది బృందం ఆధ్వర్యంలో గ్రామంలోని ఆవులు, చిన్న దూడలు తదితర పశువులకు నట్టల నివారణ మందులను అందజేశారు.ఈ సందర్భంగా పశువైద్యులు గ్రామానికి చేరుకొని పశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి, నట్టల నివారణ మందుల ప్రాధాన్యత ను రైతులకు వివరించారు. పశువుల కడుపులో నట్టలు ఉండటం వల్ల జీర్ణక్రియ దెబ్బతినడం, బరువు తగ్గడం, పాల దిగుబడి తగ్గడం, ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. అందువల్ల పశువులకు నిర్ణీత వ్యవధిలో పశువైద్యుల సూచనల మేరకు నట్టల నివారణ మందులు వేయించాలని సూచించారు.అలాగే పశువుల పాకలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, శుభ్రమైన నీరు, నాణ్యమైన పశుగ్రాసం అందించాలని, దూడల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అరిగెల జనార్ధన్, వీడీసీ సభ్యుడు గంగారం, గ్రామస్తులు, రైతులు, భీంగల్ పశువైద్యులు మరియు ఆరోగ్య సిబ్బంది బృందం పాల్గొన్నారు. గ్రామంలోని పలు పశువులకు నట్టల నివారణ మందులు వేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

70వ ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడోత్సవాలు ఉత్సాహభరితం

సిరికొండ, నవంబర్ 6 జనం సాక్షి:

సిరికొండ మండల కేంద్రంలోని పీఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న 70వ ఎస్‌జీఎఫ్ (గాఉఈ) మండల స్థాయి అంతర్ పాఠశాలల క్రీడోత్సవాలు ఉత్సాహభరిత వాతావరణం లో కొనసాగుతున్నాయి. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఈ పోటీల్లో పాల్గొంటూ తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు. వివిధ క్రీడా విభాగాల్లో విద్యార్థులు ఉత్సాహంగా పోటీపడుతూ తమ ప్రతిభను చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు క్రీడా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు నాయకత్వ



లక్షణాలు, క్రమశిక్షణ, సమిష్టి భావన పెంపొందుతాయని పేర్కొన్నారు. చదువుతోపాటు క్రీడలకు కూడా విద్యార్థులు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.మండలంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటూ ఆకట్టుకుంటున్నారని తెలిపారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులతో పాటు ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులను, పోటీల నిర్వహణకు సహకరించిన ఉపాధ్యాయులను నిర్వాహకులు అభినందించారు.

హోంగార్డు స్వామి కుమార్తెకు రాష్ట్రస్థాయి షూటింగ్‌లో కాంస్య పతకం

పోలీస్ శాఖలో హర్షాతిరేకం

సదాశివనగర్, నవంబర్ 06 (జనంసాక్షి):



సాధారణ హోంగార్డు కుటుంబం నుంచి వచ్చిన ఓ యువతి తన అసాధారణ ప్రతిభతో రాష్ట్రస్థాయిలో సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది. పట్టుదల, సాధన ఉంటే లక్ష్యాన్ని ఛేదించడం అసాధ్యమేమీ కాదని నిరూపిస్తూ పెరమ్ అక్షిత షూటింగ్ పోటీల్లో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న పెరమ్ స్వామి (హెచ్‌జీ నం.530) చిన్న కుమార్తె అక్షిత 70వ రాష్ట్రస్థాయి ఎస్‌జీఎఫ్‌ఐ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో అద్భుత ప్రతిభ కనబరిచి కాంస్య పతకం సాధించింది. ఈ విజయంతో జాతీయ స్థాయి షూటింగ్ ఛాంపియన్‌షిప్‌కు అర్హత పొందింది.ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న అక్షిత చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ చాటడం విశేషం. ఆమె సాధించిన విజయంతో కుటుంబ సభ్యుల్లోనే కాకుండా పోలీస్ శాఖలోనూ ఆనందం వెల్లివిరిసింది.ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది అక్షితను అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లోనూ ఇదే స్ఫూర్తితో రాణించి మరిన్ని పతకాలు సాధించాలని, జిల్లాకు, రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

సిరికొండ హౌసింగ్ ఏఈ అనూష నిశ్చితార్థ వేడుకకు ప్రముఖుల సందడి

కాబోయే దంపతులకు ఆశీర్వచనాలు!

సిరికొండ, నవంబర్ 06 జనంసాక్షి:



సిరికొండ మండల హౌసింగ్ ఏఈ అనూష నిశ్చితార్థ వేడుక శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ అధికారులు, స్థానిక ప్రముఖులు హాజరై సందడి చేశారు. మాజీ ఎంపీడీవో మనోహర్ రెడ్డి తన సతీమణితో కలిసి నిశ్చితార్థ వేడుకలో పాల్గొని కాబోయే దంపతులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే పెద్ద వాల్గోట్ గ్రామ సర్పంచ్ పిట్ల వనిత నర్సింగ్, గడ్కోల్ ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, పెద్ద వాల్గోట్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాగిరపు నర్సారెడ్డి, గడ్కోల్ ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి తదితరులు వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏఈ అనూషకు అభినందనలు తెలియజేసి కాబోయే దంపతులను ఆశీర్వదించారు. కార్యక్రమం లో పాల్గొన్న ప్రముఖులు నూతన జీవితంలోకి అడుగుపెడుతున్న జంటకు శుభాకాంక్షలు తెలుపుతూ వారి జీవితం ఆనందంగా, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.



రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు సత్యశోధక్ విద్యార్థి ఎంపిక

అండర్-19 బాలుర విభాగంలో ప్రతిభ చాటనున్న గాదరి అద్వైత్ రెడ్డి

సిరికొండ నవంబర్ 6 జనంసాక్షి :

తెలంగాణ రాష్ట్ర స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 7, 8 తేదీల్లో హైదరాబాద్‌లోని సైనిక్‌పురి భవన్స్ శ్రీ అరబిందో జూనియర్ కళాశాలలో నిర్వహించనున్న 70వ స్కూల్ గేమ్స్ రాష్ట్రస్థాయి అండర్-19 బాలుర సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలకు సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి గాదరి అద్వైత్ రెడ్డి ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన అద్వైత్ రెడ్డికి జ్ఞాపిక అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, జట్టుగా పనిచేసే తత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపైనా ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో క్రీడాస్ఫూర్తితో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శంకర్, రవి, సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడు

ఈ - శ్రమ్ కార్డు నమోదు చేసుకోవాలి

సర్పంచ్ నలిమెళ గంగారెడ్డి



కమ్మర్పల్లి నవంబర్ 06(జనంసాక్షి)

అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈ –శ్రమ్ కార్డ్ నమోదు చేసుకోవాలని గ్రామ సర్పంచ్ నలిమెళ గంగారెడ్డి అన్నారు. డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న ఇలాంటి అవగాహన కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు.శుక్రవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం ఈ –శ్రమ్ కార్డ్ గురించి నిర్వహించిన అవగాహన సదస్సు కార్యక్రమంలో డ్రీమ్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ రాజ్ కుమార్ పాల్గొని ఈ –శ్రమ్ కార్డ్ అసంఘటిత రంగంలో పనిచేసే ప్రతి కార్మికుడు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని తద్వారా ప్రమాద బీమా రెండు లక్షలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా పొందే అవకాశం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మనోహర్, కార్యదర్శి నర్సయ్య వార్డ్ సభ్యులు,ఆశా వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు గ్రామ మహిళలు,యువత తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో పర్యటించిన ప్రత్యేక అధికారి

పెద్ద కొడప్గల్ నవంబర్ 06 (జనంసాక్షి):

మండలంలోని పలు గ్రామాలలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి బలరాం పర్యటించారు. బాబుల్‌గావ్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకొని, ప్రతిరోజు పాఠశాలకు రావాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని పరిశీలించారు. విఠల్‌వాడి గ్రామంలో జాబ్ కార్డులకు సంబంధించిన సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. లింగంపల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి మార్కౌట్ కార్యక్రమంలో పాల్గొని, గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, సర్పంచ్లు రవి కుమార్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఎన్ఈసీసీ దినోత్సవం

విద్యార్థులకు ఉడికించిన గుడ్ల పంపిణీ : పోషకాహారంపై అవగాహన

కామారెడ్డి నవంబర్ 6 (జనంసాక్షి)

వెంకాబ్ చికెన్ ఫౌండర్ డాక్టర్ బి వి రావు జన్మదిన సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని 35వ వార్డులో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎన్ఈసీసీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ వ్యవస్థాపకులు డాక్టర్ బి.వి. రావు జయంతిని పురస్కరించుకుని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ఒక విద్యార్థికి రెండు గుడ్ల చొప్పున గుడ్ల పంపిణీ చేసి, గుడ్ల ప్రాముఖ్యతను వివరించారు. గుడ్డులో శరీరానికి అవసరమైన ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు. పిల్లల శారీరక ఎదుగుదలకు, మెదడు వికాసానికి, ఆరోగ్య పరిరక్షణకు గుడ్లు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.అనంతరం విద్యార్థులకు ఉడికించిన గుడ్లను పంపిణీ చేశారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల ప్రాంగణంలో విద్యార్థులు చేతులు పైకెత్తి నినాదాలు చేస్తూ పోషకాహారంపై అవగాహన కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకబ్ చికెన్ సిబ్బంది మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు నిషత్ సుల్తానా, మాధవి, స్రవంతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.





కొత్తిరాంపూర్‌లో తప్పిపోయిన వృద్ధురాలు

బ్లూకోల్ట్స్ సిబ్బంది సమర్థవంతంగా గుర్తించి, ఆమె కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు

కరీంనగర్, క్రైమ్ నవంబర్ 06 (జనంసాక్షి) :

పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన దాసరి చిలుకమ్మ (63) కొత్తిరాంపూర్‌లోని తన కుమార్తె ఇంటికి వచ్చారు. ఈ నెల 5 తేదీన ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో తప్పిపోయారు.తేదీ 6 సాయంత్రం 5 గంటల ప్రాంతంలో ఎఎ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంకమ్మతోట ప్రాంతంలో గస్తీ నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది, ఒంటరిగా తిరుగుతున్న సదరు వృద్ధురాలిని గుర్తించారు. ఆమెను చాకచక్యంగా పలకరించి వివరాలు సేకరించిన అనంతరం, కొత్తిరాంపూర్‌కు చెందిన ఆమె అల్లుడు అడుపా మాధవరావుకు వృద్ధురాలిని క్షేమంగా అప్పగించారు. సకాలంలో స్పందించి, తప్పిపోయిన వృద్ధురాలిని త్వరితగతిన గుర్తించి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చిన బ్లూకోల్ట్స్ సిబ్బందిని కరీంనగర్–ఎఎ టౌన్ సీఐ సృజన్ రెడ్డి పోలీస్ అధికారులను అభినందించినారు.

జిల్లా కలెక్టర్ తో ఎమ్మెల్యే భేటీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 జనం సాక్షి:

నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో భేటీ అయ్యారు. ఆయా శాఖల వారిగా కొనసాగుతున్న పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆర్‌అండ్ బీ, పబ్లిక్ హెల్త్, కార్పొరేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర ఉన్నతాధికారులతో ఆయా పనుల పురోగతి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో శాశ్వత భవనాలు, రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి రోడ్డు పనులు, కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు స్థలసేకరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.



చేగుర్తిలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు - సర్పంచ్ ఘనంగా రిబ్బన్ కటింగ్

కరీంనగర్ **నవంబర్ 6 (జనంసాక్షి)**

కరీంనగర్ రూరల్ మండలం చేగుర్తి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నూతన గృహప్రవేశ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది.

ఈ సందర్భంగా ఆకుల సరవ్వ – తిరుపతి గార్ల నూతన గృహం, దుర్గం రాజయ్య – రాజమ్మ గార్ల నూతన గృహాలను గ్రామ సర్పంచ్ సరోజన గారు రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.అనంతరం సర్పంచ్ బాసవేణి సరోజన గారు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తమ ఇండ్లను త్వరగా పూర్తి చేసుకోవాలని, ప్రొసీడింగ్ కాపీ వచ్చిన వారు వెంటనే పునాదులు వేసుకోవాలని కోరారు. ప్రభుత్వం సిమెంట్ బస్తాలు కేవలం 230 రూపాయలకే అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఎంపీడీవో అశోక్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దీపావళి సంబరాలను తమ నూతన ఇందిరమ్మ గృహాల్లో ప్రభుత్వ సంబరాలుగా జరుపుకోవాలని, ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని ఈ సంబరాల్లో సర్పంచ్ ఈ సంబరాల్లో సర్పంచ్ గారు, ఉప సర్పంచ్ గారు, కార్యదర్శి గారు, ప్రభుత్వ అధికారులు పాల్గొంటారని తెలిపారు. లబ్ధిదారులకు శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఎంపీడీవో అశోక్ , కరీంనగర్ జిల్లా గొర్రెల పెంపకదారుల సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ బాష వేణి మల్లేశం యాదవ్ గారు, మాట్లాడుతూ



ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా పేదలకు సొంత ఇంటి కల నెరవేరుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరినారు . ఉప సర్పంచ్ గాలిపెల్లి రవీందర్ గారు, ఏపీవో శోభ మేడం గారు, కార్యదర్శి గోనె మల్లయ్య గారు, ఫీల్డ్ అసిస్టెంట్ గాలిపెల్లి సుజాత గారు, వార్డు మెంబర్లు,తదితరులు పాల్గొన్నారు.



మండల బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులుగా పైడిపల్లి రవీందర్ గౌడ్ ఏకగ్రీవం ఎన్నిక

సైదాపూర్ నవంబర్ 6 (జనంసాక్షి)

సైదాపూర్ మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర బీ సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య జిల్లా కార్యదర్శి పెసరు కుమార్ స్వామి ఆధ్వర్యంలో సైదాపూర్ మండల బీసీ కమిటీని నియమించారు.మండల అధ్యక్షులు గా పైడిపల్లి రవీందర్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి గా దోకిడి తిరుపతి మండల గౌరవ అధ్యక్షులు గా సోమరపు రాజయ్య మండల కోఆర్డినేటర్ గా గోపగోని నవీన్ ఉపాధ్యక్షులు బాసబోయిన లింగయ్య మేడబోయిన గోపాల్ గుండేటి శ్రీనివాస్ కార్యదర్సు లుగా మోహన్ రావు బొజ్జ రాజు గౌరవ సలహాదారులు గా గున్నాల కృష్ణ మూర్తి పైడిమల్ల తిరుపతి గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం పైడిపల్లి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ నాకు బీసీ మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మీ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో రాచ్చమల్లు రాజు వర్కింగ్ ప్రెసిడెంట్ దొగ్గలి శ్రీధర్ ప్రధాన కార్యదర్శి ముదాస్ సంజీవ్ యూత్ అధ్యక్షులు సర్పంచ్ లు మాజీ సర్పంచ్ లు ఎంపీటీసీ లు వివిధ సంఘాల అధ్యక్షులు కుల సంఘాల అధ్యక్షులు వివిధ పార్టీ ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఏకచక్ర శివాలయం, మారుతి మందిరంల హుండీ లెక్కింపు

బోధన్, నవంబర్ 6 (జనంసాక్షి) :

బోధన్ పట్టణంలోని ఏక చక్ర శివాలయం, మారుతి మందిరం ఆలయాల హుండీలను శుక్రవారం దేవదాయ శాఖ పరిశీలకురాలు ఆర్ సుజాత రెడ్డి పర్యవేక్షణలో లెక్కింపు చేపట్టారు. ఈ మేరకు ఏకచక్ర శివాలయ హుండీ ఆదాయం 1,29 ఆరు వందల ఆరు రూపాయలు రావడం జరిగిందని అలాగే మారుతి మందిరం హుండీ ఆదాయం 53 వేల 881 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నాయకం రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ లక్ష్మణ్ రావు పటేల్, ఆరుగొండ శంకర్, వీరప్ప, మౌనిక పోశెట్టి, లెక్కింపు కార్యక్రమంలో వాసవి క్లబ్ మరియు వైశ్య సంఘం సభ్యులు, ఆలయ అర్చకులు మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే మారుతి మందిర్ చైర్మన్ గుండేటి శంకర్, ధర్మకర్తలు రాజేంద్రప్రసాద్, మాధవరావు, శంకర్, నరేష్, అనసూయ మరియు భక్తులు పాల్గొన్నారు.

5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు ఏర్పాట్ల పరిశీలించిన సీపీ..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 జనంసాక్షి:

నిజామాబాద్ వేదికగా జరగనున్న 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 ముగింపు వేడుకల ఏర్పాట్లు ముమ్మరనీ అయ్యాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, వివిధ యూనిట్ల నుంచి విచ్చేయనున్న పోలీస్ క్రీడాకారులకోసం కల్పిస్తున్న వసతి సౌకర్యాలను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య క్షేత్రస్థాయిలో పరిశీలించారు.శుక్రవారం ఉదయం జానకంపేటలోని పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. క్రీడాకారుల బస కోసం చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర నూలు నలుమూలల నుంచి వచ్చే క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా వసతి గదులు, నాణ్యమైన తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలను పక్కాగా సమకూర్చాలని స్పష్టం చేశారు.ఆతిథ్యంలో ఎలాంటి లోటుపాట్లు తలెత్తకుండా ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి విభాగానికి ప్రత్యేకంగా బాధ్యతలు కేటాయించి, సమన్వయంతో పనిచేస్తూ ఈ క్రీడా సంబరాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బోధన్ ఏసీపీ శ్రీనివాస్, సీటీసీ ఏసీపీ రాజశేఖర్, బోధన్ రూరల్ సీఐ విజయబాబు, రుద్రూర్ సీఐ కృష్ణ, బోధన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణ, ఏడపల్లి ఎస్సై రమ తదితరులు పాల్గొన్నారు.





విజయసాయి ఉన్నత పాఠశాలలో బాలికల కోసం మెన్స్ట్రువల్ హైజిన్ డే

బోధన్, నవంబర్ 6 (జనంసాక్షి) :

బోధన్ పట్టణంలోని విజయసాయి ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాలలోని బాలికల కోసం మెన్స్ట్రువల్ హైజిన్ డేను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ చీఫ్ హెడ్ నర్స్ పూదోట ఆరోగ్యజ్యోతి బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రత, సమాజంలో పెరుగుతున్న అవాంఛనీయ సంఘటనల పట్ల అవగాహన మెన్స్యూవల్ సైకిల్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఆహార నియమాలను, మొలకెత్తిన విత్తనాలు తినడం వల్ల ప్రయోజనాలు, సానిటరీ న్యాపిక్స్ లను ఏవిధంగా డిస్పోజల్ చెయ్యాలి, చెయ్యకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాలికలకు వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమములో విజయసాయి ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణమోహన్, ఐఆర్ చక్రవర్తి, లయన్స్ దర్గారావు, పాఠశాల ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్, సొసైటీ చైర్మన్లకు ఘన సన్మానం

బోధన్, నవంబర్ 6 (జనంసాక్షి) :



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వంచే వివిధ పదవులకు నియమితులైన బోధన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దేవభక్తుని నాగేశ్వరరావు, బోధన్ సొసైటీ చైర్మన్ పోత రెడ్డి, సాలూర సొసైటీ చైర్మన్ అల్లే రమేష్, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, మార్కెట్ డైరెక్టర్ బి. కృష్ణారెడ్డి, బోధన్ సొసైటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి గార్లను బోధన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి కె. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీలకతీతంగా వివిధ పదవులు పొందిన ప్రజాప్రతినిధులను సన్మానించడం సంతోషకరమైన విషయమని అన్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు మంచి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గంగా శంకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, తమకు పదవులు లభించిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాజకీయాలకు అతీతంగా ముందుకు వచ్చి సన్మానించడం అభినందనీయమని అన్నారు. రాజకీయాల్లో ఇలాంటి స్నేహపూర్వక వాతావరణం, పరస్పర గౌరవం ఉండటం ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షుడు ఎం. బాల గంగాధర్, పట్టణ ఉపాధ్యక్షుడు సుబ్బారావు, టీఎన్ఎస్ఎస్ పార్లమెంట్ అధ్యక్షుడు సచిన్ పటేల్, బోధన్ మండల పార్టీ కార్యదర్శి విట్టల్ పటేల్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కాంగ్రెస్ నాయకులు గీరారెడ్డి, పెగడపల్లి నాయకులు మద్ది సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో అక్రమ గ్యాస్ నిల్వలపై అధికారుల కొరడా..

75 సిలిండర్లు స్వాధీనం!

రేకుల గోదాంలో భారీగా గ్యాస్ సిలిండర్ల నిల్వ..

68 వాణిజ్య, 7 గృహ వినియోగ సిలిండర్లు పట్టివేత

బాన్సువాడ నవంబర్ 6 (జనంసాక్షి)

బాన్సువాడ: కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలోని రాజారాం దుబ్బా ప్రాంతంలో అక్రమంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచిన గోదాంపై పౌరసరఫరాల శాఖ అధికారులు మెరుపు దాడి నిర్వహించారు. ఓ రేకుల గోదాంలో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ ఉంచిన మొత్తం 75 గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు.అధికారులు స్వాధీనం చేసుకున్న సిలిండర్లలో 68 వాణిజ్య అవసరాలకు వినియోగించే సిలిండర్లు, 7 గృహ వినియోగ సిలిండర్లు ఉన్నాయి. వీటిలో 60 వాణిజ్య సిలిండర్లలో గ్యాస్ నిండుగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఎలాంటి అనుమతులు లేకుండా గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచడం, అక్రమంగా విక్రయించడం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు.గ్యాస్ సిలిండర్ల నిల్వ, విక్రయాలకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఏఎస్ఓ రవీందర్ రాథోడ్ హెచ్చరించారు. నిబంధనలకు విరుద్ధంగా సిలిండర్లను నిల్వ ఉంచినా, అక్రమంగా విక్రయించినా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పట్టణ ప్రాంతాల్లో అక్రమ గ్యాస్ నిల్వలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని, ప్రజల భద్రతకు విఘాతం కలిగించే విధంగా వ్యవహరించే వారిని ఉపేక్షించేది లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ దాడులతో అక్రమంగా గ్యాస్ సిలిండర్ల నిల్వలు చేపడుతున్న వారిలో కలకలం నెలకొంది.ఈ దాడుల్లో ఏఎస్ఓ రవీందర్ రాథోడ్‌తో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు అశోక్, బాలయ్య, జీపీఓలు శ్రీహరి ఆనంద్ కుమార్ తో పాటు స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



క్రమం తప్పుతున్న 'గన్నేరువరం - సికింద్రాబాద్' బస్సు : రోడ్డున పడ్డ ప్రయాణికులు!

డ్రైవర్, కండక్టర్ లేరంటూ ఆర్టీసీ అధికారుల దాటవేత - మంత్రి సొంత జిల్లాలోనే దుస్థితి

గన్నేరువరం, నవంబర్ 06 (జనంసాక్షి):
గన్నేరువరం నుండి మానసాదేవి టెంపుల్, బెజ్జంకి, సిద్దిపేట మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లి తిరిగి అదే మార్గంలో రావాల్సిన ఆర్టీసీ బస్సు సర్వీసు క్రమం తప్పుతుండటంతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. బస్సు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు రాదో తెలియక గంటల తరబడి బస్టాపుల్లో పడిగాపులు కాస్తున్నారు.సుమారు మూడు నెలల క్రితం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆర్టీసీ అధికారులతో కలిసి ఈ బస్సు సర్వీసును ఎంతో కోలాహలంగా, దండలు, బాణాసంచాలతో ప్రారంభించారు. కానీ ప్రారంభోత్సవ హడావుడి తగ్గగానే సర్వీసు పరిస్థితి అధ్వాన్నంగా మారింది.

దారి మళ్లిస్తున్న బస్సు..
కొన్ని రోజులుగా సికింద్రాబాద్ వెళ్లిన బస్సు తిరుగు ప్రయాణంలో గన్నేరువరం రాకుండా సిద్దిపేట నుండి నేరుగా రాజీవ్ రహదారి మీదుగా కరీంనగర్ వెళ్లి పోతోందని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో బెజ్జంకి, గన్నేరువరం మార్గం లోని గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అధికారుల నిర్లక్ష్య సమాధానం..
ఈ సమస్యపై ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్తే "డ్రైవర్, కండక్టర్ కొరత ఉంది" అని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి దాటవేస్తున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఎన్నిసార్లు విన్నవించినా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత జిల్లాలోనే బస్సుల కొరత, సిబ్బంది కొరత ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.
ప్రారంభోత్సవాలకు ఉన్న శ్రద్ధ, ప్రజలకు సేవ చేయడంలో ఎందుకు లేదని నిలదీస్తున్నారు. ఇప్పటికైనా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి గన్నేరువరం - సికింద్రాబాద్ బస్సును క్రమం తప్పకుండా, నిర్ణీత సమయానికి నడిపించేలా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ఆందోళనకు దిగుతామని హెచ్చరిస్తున్నారు.









జూడో పోటీలను ప్రారంభించిన నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ కల్చరల్, నవంబర్ 06,(జనంసాక్షి):
క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా ఖ్యాతిని నలుదిశలా చాటాలని కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ క్రీడాకారులకు పిలుపునిచ్చారు. ఖేలో ఇండియాలో భాగంగా శుక్రవారం కరీంనగర్‌లోని ప్రభుత్వ క్రీడా పాఠశాలలో నిర్వహించిన బాలబాలికల జిల్లా స్థాయి సబ్ జూనియర్ జూడో పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ముఖ్యంగా జూడో వంటి మార్షల్ ఆర్ట్స్ విద్య బాలికలకు ఆత్మరక్షణలో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.క్రీడాకారులు కోచ్‌ల వద్ద మెళకువలు నేర్చుకొని నిరంతరం సాధన చేస్తూ తమ ప్రతిభను చాటుకోవాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని,వాటిని సమానంగా స్వీకరిస్తూ క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పట్టుదల,క్రమశిక్షణతో సాధన చేస్తే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జూడో అసోసియేషన్ అధ్యక్షుడు సాధవేణి వినయ్ కుమార్, కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షుడు గొర్రె శ్రీనివాస్,క్రీడా పాఠశాల నిర్వాహకులు,జూడో అసోసియేషన్ ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మంథని కూరగాయల మార్కెట్ పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్

మంథని, నవంబర్ 06, (జనంసాక్షి) :
పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ప్రజలకు, వ్యాపారస్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులను మున్సిపల్ చైర్మన్ పోద్నాల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు పెంటరి రాజు, ఎల్లంకి వంశీధర్, మున్సిపల్ అధికారులు కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అందులో భాగంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ పనులు పూర్తయితే కూరగాయల వ్యాపారులకు, పట్టణ ప్రజలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మార్కెట్‌లో వ్యాపారులకు, ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. మంథని పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తూ, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని చైర్మన్ పోద్నాల శ్రీనివాస్ వెల్లడించారు.



అనంతారంలో మండల యాదవ సంఘం నూతన కార్యవర్గానికి ఘన సన్మానం

ఇల్లంతకుంట నవంబర్ 5 (జనంసాక్షి):
అనంతారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ గోపాల మండల యాదవ సంఘం కార్యవర్గ సభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో యాదవుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల యాదవ బంధువులు ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి అజయ్, కోశాధికారి రాజశేఖర్, కార్యదర్శి జుర్రు రాజయ్య, కార్యవర్గ సభ్యులు జక్కుల మహేందర్, నరిగే శ్రీనివాస్, అసంతారం యాదవ సంఘం అధ్యక్షుడు మల్యాల మల్లేశం, ఉపాధ్యక్షుడు ధారవేణి రాములు, ప్రధాన కార్యదర్శి జక్కుల మహేందర్, కార్యదర్శులు ధారవేణి మల్లేశం, బాలయ్య, జక్కుల రాములు, ఆంజయ్య, పరశురాములు, మల్లేశంతో పాటు గ్రామ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ నాయకుడు మేకల బొందయ్యను పరామర్శించిన మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య..

చిగురుమామిడి నవంబర్ 06 (జనంసాక్షి):
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలోని సీతారాంపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు మేకల బొందయ్య తల్లి మేకల సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య బాధిత కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించారు.సాయమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మామిడి అంజయ్య మాట్లాడుతూ సాయమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.బొందయ్య కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,అధైర్యపడవద్దని మనోధైర్యం కల్పించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీతారాంపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు శ్యామకూర సంపత్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు మహంకాళి కొమురయ్య, అలాగే పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.



సోమారం ఆదర్శ పాఠశాలలో ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం

సైదాపూర్ నవంబర్ 6
(జనం సాక్షి)
సైదాపూర్ మండలం సోమారం గ్రామంలోని ఆదర్శ పాఠశాలలో పీఎం శ్రీ ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్ పై కెరియర్ గైడెన్స్ ఫెసిలిటేటర్ ఆర్ రాజ్ కుమార్ విద్యార్థులకు పదవ తరగతి తర్వాత వివిధ కోర్సులు విద్య అవకాశాలు విద్యార్థులు ఆసక్తికి అనుగుణంగా కెరీర్ ని ఎంచుకునేందుకు హాలండ్ కోడ్ యాక్టివిటీ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి సంపత్ కుమార్ మాట్లాడుతూ పదవ తరగతి తర్వాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థికి ఒక దిశా నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియజేయడమే కాకుండా విద్యార్థులకు ఎప్పుడు అందుబాటులో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయినా చాట్ బాట్ నెంబర్ హెల్ప్ లైన్ నెంబర్. వెబ్ సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు తెలంగాణ చాప్టర్ కోఆర్డినేటర్ డి.రమేష్ ప్రోగ్రాం టీం లీడర్. వి కరుణాకర్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనంసాక్షి)

వేములవాడలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం దీపావళి పండుగను విద్యార్థుల,ఉపాధ్యాయుల సమక్షంలో ఆనందోత్సాహాలతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి పండుగ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.పూలు,దీపాలతో పాఠశాల ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ దీపావళి పండుగ విశిష్టత,చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, పండుగ సంప్రదాయాలు, సంస్కృతి, ఐకమత్యం మరియు సంతోషాన్ని పంచుకోవడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. పర్యావరణహితంగా, సురక్షితంగా దీపావళి జరుపుకోవాలని,దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు,శాంతి, సౌభాగ్యాలు నింపాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ముందస్తు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రిన్సిపాల్ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ జ్ఞానమనే వెలుగుతో తమ జీవితాలను ప్రకాశవంతం చేసుకోవాలని, మంచి విలువలు, క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థలో గ్రామ ముద్దుబిడ్డ!

◆ఇక్రిశాట్ లో దిలీప్ గౌడ్ 13 ఏళ్ల విజయ ప్రస్థానం..

◆గన్నేరువరం గడ్డ.. దిలీప్ గౌడ్ అంటేనే ఒక బ్రాండ్!

గన్నేరువరం, నవంబర్ 6 (జనంసాక్షి):

ఒక సాధారణ గ్రామం నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన వ్యక్తి... గన్నేరువరం గడ్డపై పుట్టి, ప్రపంచ వ్యవసాయ పరిశోధన రంగంలో తన ముద్ర వేసిన ముద్దుబిడ్డ... ఆయనే దిలీప్ గౌడ్! గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన దిలీప్ గౌడ్ ప్రపంచ ప్రఖ్యాత అంతర్జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ ఇక్రిశాట్ – అంతర్జాతీయ అర్ధ-శుష్క ఉష్ణమండల పంటల పరిశోధనా సంస్థలో 13 సంవత్సరాల ఉద్యోగ ప్రస్థానాన్ని ఘనంగా పూర్తి చేసుకున్నారు.

కలెక్టరేట్ నుండి ఇక్రిశాట్ వరకు

ఆయన 06-11-2013న ఇక్రిశాట్ లో ఇరిగేషన్ విభాగంలో సీనియర్ టెక్నికల్ అసోసియేట్ గా చేరారు. నేటితో 13 ఏళ్లు పూర్తి.అంతకుముందు 23-07-2007 నుండి 05-11-2013 వరకు 6 సంవత్సరాల 3 నెలల పాటు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో (ఆచిఓం) – జిల్లా వాటర్ మేనేజ్మెంట్ ఏజెన్సీలో ఇందిరా ప్రభ, ఇందిరా జల ప్రభ, ఈజిఎస్ లో పనిచేశారు. ఆ రోజుల్లోనే



ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా నిలబడి, ఉద్యోగుల హక్కుల కోసం గళం విప్పిన నాయకుడు దిలీప్ గౌడ్.

ఉద్యోగులకు అండగా... గ్రామానికి అభిమానంగా..

"ఎక్కడ ఉన్నా... ఏ పదవిలో ఉన్నా... గ్రామాన్ని మర్చిపోని మనిషి. ఉద్యోగుల సమస్య అంటే తన సమస్యగా భావించే నాయకుడు."ప్రస్తుతం ఇక్రిశాట్ ఉద్యోగుల గ్లోబల్ స్టాఫ్ కౌన్సిల్ లో కౌన్సిల్ లీడర్ గా, ఇక్రిశాట్ ఉద్యోగుల కో-ఆపరేటివ్ సొసైటీలో మేనేజ్మెంట్ కమిటీలో సొసైటీ డైరెక్టర్ గా పనిచేస్తూ వేలాది మంది ఉద్యోగులకు అండగా నిలుస్తున్నారు. అంత

రాష్ట్రీయ సంస్థలో తెలుగు బిడ్డ సత్తా చాటుతుంటే గన్నేరువరం గ్రామమంతా గర్వపడుతోంది.

డీజీ ఆశీర్వాదం..

13 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న సందర్భంగా దిలీప్ గౌడ్ ఇక్రిశాట్ డైరెక్టర్ జనరల్ డాక్టర్. హిమాన్షు పాఠక్ ని కలిసి ఆశీర్వాదం తీసుకుని దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. డీజీ ఆయన సేవలను ప్రశంసించి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సహోద్యోగి కోడూరి రమేష్, ఇక్రిశాట్ శివాలయ ఆస్థాన పురోహితులు సిద్ధేశ్వర శర్మ పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో దివాళి స్నేహ మిలన్ తో రంగోలి పోటీలు..

గోదావరిఖని, జనంసాక్షి :

నషా ముక్త్ భారత్ 100(వంద) వారాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖని ప్రభుత్వ డిగ్రీ కాళాశాలలో ఎన్. ఎస్. ఎస్ ఆధ్వర్యంలో "దివాళీ స్నేహ మిలన్" థీమ్ తో రంగోలి పోటీలు నిర్వహించారు. తధనంతరం మాదక ద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండండి అనే ఆశయం / ఉద్దేశ్యంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. ఎస్. ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. ఎం. నరేష్ వికసిత్ భారత్ సంకల్ప అభియాన్ లో భాగంగా "నషా ముక్త్ యువ " ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రెసిడెంట్ యూత్ అవార్డు గ్రహీత, సామాజిక సేవకులు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొట్ట మొదటి జాతీయ యువజన అవార్డు గ్రహీత శ్రీ కొండా రవి పాల్గొని సామాజిక అంశాలపై మాట్లడుతూ 18సంవత్సరాలు దాటిన యువతి యువకులు నిస్వార్థ సేవలు అలవర్చుకోవాలిని, మద్యం మత్తు కి బానిస కాకుండా యువకులు చెడు మార్గాల వైపు వెళ్లకుండా స్వామి వివేకానంద అడుగు జాడల్లో నడవాలని సామాజిక గేయాలను పాడి అలరించారు. ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ సామాజిక సేవాభావాన్ని పెంపొందించుకొని, ఆట -పాటలతో ప్రజల్లో చైతన్యం నింపాలని ప్రశనీగించారు. పెద్దపల్లి జిల్లా యువజన, క్రీడల అధికారి అక్కపాక సురేష్ అతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సంవత్సరం హిమాచల్ ప్రదేశ్లోని ధర్మశాల లో నిర్వహించే నేషనల్ అడవెంచర్ కాంప్ కి సెలెక్ట్ అయిన ఎన్. ఎస్. ఎస్ వాలంటీర్ దోమల ఓంప్రకాష్ ని ఘనంగా సన్మానిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల



ప్రిన్సిపాల్ ఆచార్య జై కిషన్ ఓఝా మాట్లాడుతూ – దీపావళి పండుగ సందర్భంగా స్నేహ మిలన్ కార్యక్రమం ప్రేమకు, ఆప్యాయతకు, సమృద్ధికి, స్నేహానికి ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ కోఆర్డినేటర్ గా వ్యవహరించగా, డా. డీ. కిరణ్మయి వ్యాఖ్యత గా వ్యవహరించారు. కల్చరల్ కోఆర్డినేటర్ డా. జి. సుబ్బారావు, డా. పి. శంకరయ్య, సవిత, శారద, సురేష్, సతీష్, సమత, ఉషారాణి మొదలగు అధ్యపకులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

పైలాన్ కూల్చివేతపై.. కౌన్సిల్ తీర్మానంపై బహిరంగ విచారణకు సిద్ధమా..

◆ మాజీ కౌన్సిలర్ నారాయణదాసు మారుతి..

◆ చందర్‌పై వ్యక్తిగత విమర్శలు తగవు..

◆ అక్రమ సంపాదన ఆరోపణల్లో వాస్తవం లేదు..

◆బీఆర్ఎస్ యువ నాయకుడిపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలి..

గోదావరిఖని, జనంసాక్షి :

రామగుండం మేయర్ మహంకాళి స్వామి పైలాన్ కూల్చివేత అంశంపై వాస్తవాలను వక్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మాజీ కార్పొరేటర్ నారయనదాసు మారుతి విమర్శించారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పైలాన్ కూల్చివేతకు కౌన్సిల్ ఆమోదం ఉందని మేయర్ చేసిన ప్రకటనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2023 డిసెంబర్‌లో నిబంధనల ప్రకారం టెండర్లు పిలిచి, పట్టణ పరిధి గ్రాంట్ల నుంచి రూ. 26 లక్షల వ్యయంతో బాన్యా కన్స్ట్రక్షన్ సంస్థ ద్వారా పైలాన్ నిర్మించినట్లు మారుతి వివరించారు. కౌన్సిల్ ఆమోదం లేకుండానే నిర్మించారన్న ప్రచారంలో వాస్తవం లేదని పేర్కొన్నారు. పైలాన్ కూల్చివేతకు కౌన్సిల్ తీర్మానం చేసిందని మేయర్ చెబుతున్న నేపథ్యంలో, ఆ అంశాన్ని ఏ ఎజెండా నంబర్ కింద చేర్చారు? ఎంతమంది సభ్యులు అనుకూలంగా, ఎంతమంది వ్యతిరేకంగా ఓటు వేశారు? అనే వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై బహిరంగ విచారణకు తాను సిద్ధమని సవాల్ విసిరారు. పైలాన్ కారణంగానే ప్రమాదాలు జరుగుతున్నాయన్న మేయర్ వ్యాఖ్యలు సరికావని మారుతి అన్నారు. అక్కడ జరిగిన కొన్ని ప్రమాదాలకు పైలాన్‌తో సంబంధం లేదని పేర్కొన్నారు. గంగానగర్ నుంచి మేడిపల్లి సెంటర్ వరకు పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని, మరి ప్రమాదాలు జరిగిన ప్రతిచోటా రహదారులను తొలగిస్తారా? రాజీవ్ రహదారిని మూసివేస్తారా? అని ప్రశ్నించారు.

చందర్‌పై వ్యక్తిగత విమర్శలు తగవు:

మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌పై మేయర్ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని మారుతి హితవు పలికారు. చందర్ ఎక్కడా అక్రమంగా సంపాదించలేదని స్పష్టం చేశారు. అనుమతులు లేని చిట్టీల వ్యాపారం చందర్‌కు లేదని, ఎన్నడూ అలాంటి కార్యకలాపాలు నిర్వహించలేదని అన్నారు. హైదరాబాద్‌లో విల్లాలు లేవని, దుబాయ్‌లో వ్యాపారాలు చేయడం లేదని పేర్కొన్నారు. ఎవరు ఎక్కడ ఎలాంటి వ్యాపారాలు చేస్తున్నారో, ఎలా ఆస్తులు సంపాదిస్తున్నారో



ప్రజలందరికీ తెలుసని వ్యాఖ్యానించారు. రాజకీయ విమర్శల పేరుతో వ్యక్తిగత ఆరోపణలు చేయడం తగదని అన్నారు. గతంలో ఇందిరాగాంధీ విగ్రహం సమీపంలో ప్రమాదం జరిగినప్పుడు జీఎం లలిత్ కుమార్ మానవతా దృక్పథంతో స్పందించి బాధితుడికి మరో వాహనాన్ని ఏర్పాటు చేశారని మారుతి గుర్తుచేశారు. ఆ విషయం పత్రికల్లో కూడా ప్రచురితమైందని, మేయర్‌కు అది కనిపించలేదా అని ప్రశ్నించారు. రాజకీయ కక్షలతో వివాదాలు సృష్టిస్తే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని మారుతి హెచ్చరించారు. ప్రమాదాలపై నిజంగా చర్చించాలనుకుంటే మేయర్, సీఐ బహిరంగ విచారణకు రావాలని సవాల్ చేశారు. ముందుగా మేయర్ మున్సిపల్ కార్యాలయ పాలనపై దృష్టి సారించాలని సూచించారు. ఏడాది కావస్తున్నా కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక పూర్తి కాలేదని, కార్యాలయంలో సరైన అధికారుల కొరత ఉందని విమర్శించారు.

బీఆర్ఎస్ యువ నాయకుడిపై దాడిని ఖండించిన కిరణ్:

ఇదే సమావేశంలో యువ నాయకుడు కిరణ్ మాట్లాడుతూ.. గోదావరిఖని మార్కండేయ కాలనీ దుర్గానగర్ బోర్డు సమీపంలో బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ పవన్‌పై జరిగిన దాడి, హత్యాయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఘటన జరిగి రెండు రోజులు గడుస్తున్నా నిందితులను పట్టుకోకపోవడంపై పోలీసుల తీరును ప్రశ్నించారు. దేశంలో ఎక్కడో జరిగే సైబర్ నేరాలను సైతం పోలీసులు వేగంగా గుర్తిస్తున్నారని, స్థానికంగా జరిగిన హత్యాయత్నం కేసులో మాత్రం నిందితులను ఎందుకు పట్టుకోవడం లేదని కిరణ్ ప్రశ్నించారు. ఈ కేసులో పోలీసుల చర్యల వెనుక రామగుండం ఎమ్మెల్యే ప్రభావం ఉందని ఆరోపించారు. దాడులను ప్రోత్సహిస్తున్నారా? శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత పోలీసులపై లేదా? అని నిలదీశారు.

నిందితులను అరెస్ట్ చేయకుంటే ఆందోళన ఉధృతం:

ఇది ఉద్యమాల గడ్డ అని, బీఆర్ఎస్ నాయకులను భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తే సహించేది లేదని కిరణ్ హెచ్చరించారు. పవన్‌పై దాడికి పాల్పడిన వారితో పాటు, దాడి వెనుక కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని వెంటనే గుర్తించి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆందోళనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

వరి పంటకు ప్రత్యమ్నాయంగా కూరగాయలు సాగు చేయాలి

ఉద్యానవన అధికారి మధులిక,మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్



జమ్మికుంట, నవంబర్ 6 (జనం సాక్షి):ఎల్‌నినో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు వరి పంటకు ప్రత్యమ్నాయంగా కూరగాయలు సాగు చేయాలని ఉద్యానవన అధికారి మధులిక తెలిపారు.జమ్మికుంట మండలంలోని మోత్కులగూడెం గ్రామంలో రైతులకు ఆకు కూరల సాగు,కూరగాయలసాగు,ప్రభుత్వం అందిస్తున్న రాయితీల పై ఆమె అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా మధులిక మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు ఉచితంగా రైతులకు నారు పంపిణీ చేయడం జరుగుతుందని,నారు కొరకు దరఖాస్తు చేసుకున్న రైతులకు సిద్దిపేట జిల్లా ములుగులోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ నుంచి టమాట, మిరప,వంకాయ నారు ను ఉచితంగా తెచ్చుకోవచ్చని తెలిపారు.ఒక్కో రైతుకు గరిష్టంగా ఐదు ఎకరాల వరకు కూరగాయల నారు ఇచ్చేందుకు పరిమితి ఉందని,ములుగు నుంచి నారు తీసుకోదలచిన రైతులు జిల్లాలో ఉద్యాన శాఖ నుంచి లైసెన్స్ పొందిన నర్సరీల నుంచి టమాట, మిరప, వంకాయ నారును కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు.అలాగే పందిరి కూరగాయల సాగు చేసే రైతులును ప్రోత్సహించడం కోసం శాశ్వత పందిళ్లకు 50 శాతం సబ్సిడీని అందించడం జరుగుతుందన్నారు.తక్కువ నీటితో ఎక్కువ సాగు చేయడం కోసం సూక్ష్మ సేద్యాన్ని ప్రోత్సహించడానికి డ్రిప్ అండ్ స్ప్రింక్లర్ పరికరాలను ఎస్సీ,ఎస్టీ రైతులకు 90% ,బీసీ రైతులకు 80 శాతం,ఐదు కంటే ఎక్కువ ఎకరాలు, ఓసి రైతులకు 70 శాతం సబ్సిడీతో అందించడం జరుగుతుందని,ఆసక్తి కలిగిన రైతులు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాతో సంబంధిత ఉద్యాన అధికారిని కానీ ఏఈఓ లకు కానీ దరఖాస్తు చేసుకోవచ్చు.ఆయిల్ పాము ,పండ్ల తోటల సాగుకు సంబంధించిన సబ్సిడీలను వివరించడం జరిగిందన్నారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ మాట్లాడుతూ వరి పంటను వీలైనంత తగ్గించాలని,వరి స్థానంలో తక్కువ కాలంలో పూర్తయ్యే కొత్తిమీర,మెంతి,ఇతర కూరగాయలను సాగు చేయాలని కోరారు.అతి తక్కువ నీటితో సాగు చేసే పెసర,మినుము,శనగ పంట విత్తనాలను ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం జమ్మికుంట నందు అందుబాటులో ఉంచారని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏ ఈ ఓ శ్రీవాణి,జమ్మికుంట వార్డ్ కౌన్సిలర్ లు పొనగంటి రాము,పొనగంటి విష్ణువర్ధన్, జమ్మికుంట రైతుప్రగతి ఎఫ్ పి ఓ చైర్మన్ సంద మహేందర్,నాయకులు కామిశెట్టి మల్లయ్య, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం మంటగలిసింది

అనారోగ్యంతో ఉన్న వ్యక్తికి స్మశాన వాటికనే గతి



రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనంసాక్షి) సాటి మనిషి ఆపదలో ఉంటే ఆదుకోవాల్సిన క్రమంలో మానవత్వం మంట కలిసిన సంఘటన వేములవాడలోశుక్రవారం చోటుచేసుకుంది..అనారోగ్యంతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఓ యువకుడిని కనీసం తను కిరాయి తీసుకుని ఉంటున్న ఇంట్లో ఉండేందుకు కూడా ఇంటి యజమానులు అనుమతించకపోవడంతో కుటుంబ సభ్యులు చేసేదేమీ లేక అతడిని స్మశానవాటికకు తరలించారు. బతికుండగానే వైకుంఠధామంలో కాలం వెళ్లదీస్తూ మృత్యువు కోసం ఎదురుచూస్తున్న ఆ యువకుడి పరిస్థితి స్థానికులను కలచివేసిన సంఘటన చోటుచేసుకుంది.చందుర్తి మండలం కిష్టంపేటకు చెందిన అమృత కుటుంబం గత కొన్నేళ్లుగా వేములవాడలో అద్దెకు నివాసం ఉంటోంది. కుటుంబానికి చెందిన మర్రిపల్లి రాకేష్ కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జాండీస్‌తో పాటు శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తడంతో కుటుంబ సభ్యులు పలు ఆస్పత్రులు తిప్పినా అతని ఆరోగ్యం మెరుగుపడలేదన్నారు.ప్రస్తుతం రాకేష్ పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో కుటుంబం తీవ్ర ఆందోళనలో ఉండగా అద్దె ఇంటి యజమాని రాకేష్‌ను ఇంట్లోకి అనుమతించలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక అనారోగ్యంతో ఉన్న రాకేష్‌ను కుటుంబ సభ్యులు వేములవాడ వైకుంఠధామానికి తరలించారు.బతికుండగానే స్మశానవాటికలో ఉండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఒక మనిషి ప్రాణాలతో పోరాడుతున్న సమయంలో కనీస మానవత్వం చూపించలేదంటూ కుటుంబ సభ్యులు కన్నీటిపర్యంతమవుతున్నారు.తమ కుటుంబ పరిస్థితిని అర్థం చేసుకుని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంటనే స్పందించి మున్సిపల్ పాలకవర్గమును, అధికారులు ఆదేశించి అతడికి వెంటనే మెరుగైన వైద్య సహకారం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఆయన సూచనల మేరకు వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు,మున్సిపల్ కమిషనర్ లోకేష్ తో కలిసి మరిపల్లి రాకేష్ ను సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య చికిత్స చేపిస్తున్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ వేములవాడలో మర్రిపల్లి రాకేష్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్నాడని తెలిపారు. ఆయన తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న దృష్ట్యా, వారు ఉంటున్న అద్దె ఇల్లు ఖాళీ చేయించడంతో,ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ వ్యక్తిని బయటకు తీసుకు రావాల్సిన అత్యంత దయనీయ పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిని కాపాడుకోవడానికి ఆ తల్లి అమృత పడుతున్న ఆవేదనను గమనించి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమస్యను తెలియగానే ఎమ్మెల్యే తక్షణమే స్పందించారని ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రాకేష్‌ను వెంటనే సిరిసిల్ల లోని ఏరియా ఆసుపత్రికి తరలించి, తగిన చికిత్స అందించడం కోసం వైద్యులతో మాట్లాడి ఐసీయూలో చేర్పించడం జరిగిందనన్నారు.వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్ కొండ రాజశేఖర్ పాల్గొన్నారు.

పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

నగర మేయర్ మహంకాళి స్వామి



గోదావరిఖని, జనంసాక్షి :ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి నిరుపేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 2 వ డివిజన్ జంఘాల పల్లి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమీపంలో లో శుక్రవారం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య తో కలిసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వానికి స్థలం అవసరం ఉన్న దృష్ట్యా పవర్ హౌజ్ కాలనీ లో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు. హామీ ఇచ్చిన ప్రకారం ఎం ఎల్ ఎ ఆదేశాల మేరకు 62 మంది లబ్ధిదారులకు స్థలం కేటాయించడంతో పాటు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్స్ కూడా అందజేయడం జరిగిందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రజా పాలన ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వెంగళ బాపు , కార్పొరేటర్ కంకణాల మౌనిక రాజు , ముస్తఫా , నాయకులు కాల్వ లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట ఎస్సైగా బాలరాజు బాధ్యతల స్వీకరణ



గంభీరావుపేట, నవంబర్ 6, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాలరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఆయన ప్రస్తుతం మెదక్ జిల్లా రామాయంపేట నుంచి బదిలీపై గంభీరావుపేటకు వచ్చారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్సై బాలరాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు

పీఏసీఎస్ నూతన పాలకవర్గ తొలి సమావేశం

శెట్టిపల్లి సంగారెడ్డి



లింగంపేట్ నవంబర్ 6(జనం సాక్షి)లింగంపేట మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) తొలి సమావేశం చైర్మన్ మునిగిరి నాగరాజు అధ్యక్షతన నిర్వహించమని ఈ సమావేశంలో డైరెక్టర్లు, సీఈఓ పాల్గొన్నారని సింగల్ విండో చైర్మన్ చెప్పారు. సంఘానికి అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి, నూతన పీఏసీఎస్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు స్థల పరిశీలన చేపట్టారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన భవన నిర్మాణం అవసరమని చర్చించారు.

నర్మాల రైతు వేదికలో ఉపాధి హామీ పథకంపై మేటీలకు శిక్షణ

ఉపాధి పనుల నిర్వహణపై అవగాహన కల్పించిన అధికారులు



గంభీరావుపేట, నవంబర్ 6, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉపాధి హామీ పథకం మేటీలకు గురువారం నర్మాల రైతు వేదికలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీవో అరుణ హాజరై ఉపాధి హామీ పనుల నిర్వహణ, పనుల అమలు విధానం, కూలీలకు పనులు కల్పించడం, పని ప్రదేశంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై మేటీలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులను నిబంధనల ప్రకారం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ చారి శిరీష తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్లు ఎర్రోళ్ల శంకర్, మహేష్, మేటీలు తదితరులు పాల్గొన్నారు.

రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై పోలీసుల నిఘా

ఎస్సై జ్యోతి



ముస్తాబాద్ అక్టోబర్ నవంబర్ 06(జనం సాక్షి)ముస్తాబాద్ మండల వ్యాప్తంగా రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్ల కదలికలపై పోలీసులు నిఘా ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా ఎస్సై జ్యోతి ఆధ్వర్యంలో రాత్రి వేళల్లో ఆకస్మిక తని ఖీలు నిర్వహించారు. వారి ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలపై ఆరా తీశారు. నేరాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగిం చినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



గంగాధర సెప్టెంబర్ 06(జనంసాక్షి): గంగాధర సింగిల్ విండో ఆధ్వర్యంలో శుక్రవారం వెంకటాయపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మెన్ దూలం బాలగౌడ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంకిడి సంధ్యా రాశేచంద్రారెడ్డి ,ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించాలి



కమాన్ పూర్ , నవంబర్ 06, (జనంసాక్షి): పెద్దపల్లి జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ గారిని పెద్దపల్లి జిల్లా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ డిస్ట్రిక్ట్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (డీవీఎంసీ) మెంబర్ ఇరుగురాల భాగ్యలక్ష్మి, కమాన్ పూర్ మండల వార్డ్ మెంబర్స్ ఫోరం అధ్యక్షులు ఇరుగురాల పరమేశ్వర్, దళిత రత్న అవార్డు గ్రహీత సిరిసిల్ల వనిల్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యల కోసం, షెడ్యూల్ క్యాస్ట్ పథకాలు అర్హులకు త్వరగా అందేలా చూడాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలని, అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్ సానుకూలంగా స్పందించి, సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

దీపావళికి ప్రతి ఒక్కరికీ రూ.2,000 పేరుతో సైబర్ మోసం



మంథని , నవంబర్ 06, (జనంసాక్షి): సైబర్ నేరగాళ్లు 'దీపావళి' వేషంలో కొత్త మోసానికి తెరలేపారు. పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరికీ రూ.2,000 ఇస్తుందంటూ ఏసేమ్స్ లో, వాట్సాప్, సోషల్ మీడియా లో ఒక లింక్ ను షేర్ చేస్తున్నారు. ఇది అధికారిక వెబ్ సైట్ కు సంబంధించింది కాదు. ఆ లింక్ పై క్లిక్ చేస్తే బ్యాంకు ఖాతాల్లోని నగదు చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. ఇలాంటి లింకులపై క్లిక్ చేయొద్దని, ఇతరులకు షేర్ చేయొద్దని పోలీసులు సూచిస్తున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. తెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులను నమ్మవద్దు. ఎలాంటి బ్యాంకు వివరాలు, ఓటీపీ లు ఎవరికీ చెప్పవద్దు.. అని పోలీసులు తెలియజేశారు.

ఇల్లంతకుంటలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



ఇల్లంతకుంట, నవంబర్ 6 (జనంసాక్షి):ఇల్లంతకుంట మండలంలోని ఎనిమిది గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతగిరి సాహిత్య వినయ్ కుమార్ శుక్రవారం ఆయా గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు.మండలంలోని నారెడ్డిపల్లె, కందికట్కూర్, కిష్టారావుపల్లె, గూడెంపల్లె, చిక్కుడువానిపల్లె, తెనుగువానిపల్లె, ఇల్లంతకుంట, తాళ్లపల్లి గ్రామాల్లో ఈ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడి రాజు, వైస్ చైర్మన్ భరత్ రెడ్డి, ఐకేపీ ఏపీఎం కుమారస్వామి, ఏవో ప్రవీణ్, ఏఈవోలు అర్చన, మౌనిక, అభిషేక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నవీన్ రెడ్డి, బంగారు ఆంజనేయులు, బడుగు లింగయ్య, వర్కుల మల్లయ్య, ఎరుకల తిరుపతి, జుట్టు నగేష్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు, ఐకేపీ సిబ్బంది, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలే కుటుంబం.. ప్రజాసేవే ధ్యేయం

ఇంటి నుంచే టిఫిన్ బాక్స్.. వీలున్న చోటే భోజనం



మంథని, నవంబర్ 06,(జనంసాక్షి) : నిత్యం ప్రజల మధ్యే ఉంటూ, వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటూ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే నాయకుడికి సమయం కూడా ఎంతో విలువైనదే. ఒకవైపు ప్రజా సమస్యలపై పోరాటం..మరోవైపు ఆపదలో ఉన్న కుటుంబాలకు పరామర్శలు, బాధితులకు భరోసా.. ఇలా నిత్యం క్షణం తీరిక లేకుండా గడిపే మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తన సమయాన్ని సైతం ప్రజాసేవకే కేటాయిస్తున్నారు. ప్రతిపక్ష నేతగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై పోరాటాలతో బిజీగా ఉండే ఆయన.. భోజనం కోసం ప్రత్యేకంగా సమయం కేటాయించకుండా తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. ఇంటి నుంచే టిఫిన్ బాక్సుల్లో భోజనం తెచ్చుకుని, ఎక్కడ వీలైతే అక్కడే సాదాసీదాగా భోజనం చేస్తున్నారు. నిత్యం బిజీబిజీగా ఉండే పుట్ట మధూకర్‌కి ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ తోడుగా ఉంటూ తనవంతుగా ప్రజాసేవలో నిమగ్నమయ్యారు. తాజాగా ఓ కార్యక్రమం నిమిత్తం బయటకు వచ్చిన ఆయన, చెట్టు నీడలో కూర్చుని భోజనం చేస్తుండగా ఆయన సతీమణి పుట్ట శైలజ బోజనం వడ్డిస్తూ పక్కనే ఉన్న దృశ్యం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. హంగులు, ఆర్భాటాలకు దూరంగా.. అందుబాటులో ఉన్న చోటే భోజనం చేస్తూ తిరిగి తన పనిలో నిమగ్నమవుతున్నారు. ప్రజల సమస్యలు వినడం, బాధిత కుటుంబాలను ఓదార్చడం, వారికి అండగా నిలవడం వంటి కార్యక్రమాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్న తీరు ఈ ఫొటోలో స్పష్టంగా కనిపిస్తోంది. సాధారణంగా బిజీ షెడ్యూల్‌లో ఉన్నవారు తమ వ్యక్తిగత అవసరాలకు ప్రాధాన్యత ఇస్తుంటారు. కానీ ప్రజా జీవితంలో ఉన్న నాయకుడికి ప్రజలే ప్రథమ ప్రాధాన్యమనే భావనతో పుట్ట మధూకర్ సాగిస్తున్న ఈ ప్రయాణం.. ప్రజాసేవలో సమయపాలన ఎంత ముఖ్యమో చాటిచెబుతోంది. ఒక చిన్న భోజన విరామంలోనూ కనిపిస్తున్న ఈ నిరాడంబరతే మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రత్యేకత అని చెప్పక తప్పదు.

ట్రాన్స్‌జెండర్ల హక్కులు, రక్షణపై అవగాహన కార్యక్రమం

ట్రాన్స్‌జెండర్ల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించిన పోలీసులు



గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం,హక్కుల పరిరక్షణ, చట్టపరమైన రక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.శుక్రవారం పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఆవరణలో పెద్దపల్లి జిల్లా పరిధిలోని ట్రాన్స్‌జెండర్లకు ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జ్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల (హక్కుల పరిరక్షణ) చట్టం--2019 ప్రకారం ట్రాన్స్‌జెండర్లపై ఎలాంటి వివక్ష, వేధింపులకు తావులేదని తెలిపారు. విద్య, ఉపాధి, నివాసం తదితర అంశాల్లో వారికి చట్టపరమైన రక్షణ కల్పించబడుతుందని వివరించారు.ఎవరైనా అవమానించినా, వేధించినా లేదా తమ హక్కులకు భంగం కలిగించినా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ట్రాన్స్‌జెండర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పోలీసు శాఖ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలోని ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్ సెల్ ద్వారా వారి భద్రత, సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అలాగే ట్రాన్స్‌జెండర్ల హక్కులు, చట్టపరమైన రక్షణపై అవగాహనను సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేస్తున్నట్లు పేర్కొన్నారు.ట్రాన్స్‌జెండర్ల పట్ల ఎలాంటి వివక్షకు తావులేకుండా ప్రతి ఒక్కరూ గౌరవం, సమానత్వ భావనతో వ్యవహరించాలని ఇన్‌స్పెక్టర్ రమేష్ బాబు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ రవళి, షీ టీమ్ ఎస్ఐ లావణ్య, పోలీస్ సిబ్బంది, పెద్దపల్లి భరోసా కేంద్రం ఇన్‌చార్జ్ ఆశ్రిత తదితరులు పాల్గొన్నారు.

గంజాయి మత్తుపదార్థాల రహిత సమాజమే లక్ష్యంగా పోలీసుల నిరంతర కృషి

ఇందుర్తి గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ సమావేశంలో కరీంనగర్ రూరల్ ఏసిపి విజయ్ కుమార్ వెల్లడి



చిగురుమామిడి నవంబర్ 06 (జనంసాక్షి):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజేయ్ కుమార్ ఆధ్వర్యంలో సమాజంలో పెరుగుతున్న నేరాలను అరికట్టేందుకు, శాంతిభద్రతలను కాపాడేందుకు గ్రామ పరిధిలో పెద్ద ఎత్తున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్,ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కరీంనగర్ రూరల్ ఏసీపీ విజేయ్ కుమార్ స్వయంగా ఈ ఆపరేషన్‌ను పర్యవేక్షించి,దిశా నిర్దేశం చేశారు.ఈ విస్తృత తనిఖీలలో తిమ్మాపూర్ సీఐ అనిల్,కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్,చిగురుమామిడి ఎస్ఐ జగదీశ్వర్ తమ సిబ్బందితో కలిసి గ్రామంలోని ప్రతి వీధిని జల్లెడ పట్టారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే శక్తులపై నిఘా పెట్టేందుకు,అనుమానిత వాహనాలు,వ్యక్తులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆపరేషన్ అనంతరం పోలీస్ అధికారులు గ్రామస్తులతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రస్తుత సమాజంలో యువత, మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లు,నేరాల నియంత్రణపై విస్తృతమైన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ ఏసీపీ విజేయ్ కుమార్ గారు మాట్లాడుతూ సమాజంలో సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సరికొత్త రూపాల్లో నేరాలు జరుగుతున్నాయని, వాటి పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ముక్కుమొహం తెలియని వ్యక్తులకు ఓటీపీలు,బ్యాంకు వివరాలు చెప్పకూడదని,ఆన్‌లైన్ లింక్‌లను క్లిక్ చేసి సైబర్ మోసగాళ్ల బారిన పడవద్దని హెచ్చరించారు.మహిళల రక్షణకు ప్రభుత్వం,పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని, వేధింపులకు గురైతే వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ధైర్యం చెప్పారు.ఈజీ మనీ కోసం ఆశపడి యువత అక్రమ బెట్టింగ్ యాప్‌ల వైపు వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.గంజాయి,ఇతర మాదకద్రవ్యాల వినియోగం,రవాణా వల్ల కలిగే నష్టాలను వివరిస్తూ, డ్రగ్స్ రహిత గ్రామాలుగా మార్చడానికి ప్రజలంతా సహకరించాలని కోరారు.ప్రాణాలు ఎంతో విలువైనవని,హెల్మెట్ ధరించడం,మితిమీరిన వేగాన్ని నియంత్రించుకోవడం ద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు.ప్రతి వాహనదారుడు తమ వాహనానికి సంబంధించిన ఆర్సీ, ఇన్సూరెన్స్, పొల్యూషన్ సర్టిఫికేట్,డ్రైవింగ్ లైసెన్స్ వంటి సరైన పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని స్పష్టం చేశారు.ఈ ఆపరేషన్,అవగాహన సదస్సుకు ఇందుర్తి గ్రామ ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభించింది.సుమారు 200మందికి పైగా గ్రామస్తులు స్వచ్ఛందంగా తరలివచ్చి పోలీసుల సూచనలను శ్రద్ధగా విన్నారు.గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు తామంతా పోలీసులకు అండగా ఉంటామని ప్రజలు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.గ్రామాల్లో నేరాల రహిత వాతావరణాన్ని సృష్టించడమే లక్ష్యంగా ఇటువంటి ఆపరేషన్లు,అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చింతపూల నరేందర్ పటేల్,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



దీపావళి వేడుకలు సురక్షితంగా జరుపుకోవాలి

రుద్రంగి ఎస్ఐ మోతీరాం



రుద్రంగి, నవంబర్ 06 (జనం సాక్షి)దీపావళి పండుగను మండల ప్రజలం దరూ సురక్షితంగా, ఆనందంగా జరుపుకోవాలని రుద్రంగి ఎస్ఐ మోతీరాం కోరారు. పండుగ సందర్భంగా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.ఆయన మాట్లాడుతూ దీపావళి వెలుగుల పండుగ అని, అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్ల అపార నష్టం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. టపాసులు కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.లైసెన్స్ ఉన్న షాపుల్లోనే టపాసులు కొనాలి: అనుమతి లేని చోట్ల, నాణ్యతలేని టపాసులు కొని కాల్చడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని, కావున లైసెన్స్ కలిగిన దుకాణాల్లో మాత్రమే టపాసులు కొనుగోలు చేయాలని సూచించారు. చిన్న పిల్లలు టపాసులు కాల్చేటప్పుడు తప్పనిసరిగా పెద్దలు పక్కన ఉండాలన్నారు. గుడిసెలు, గడ్డివాములు, పెట్రోల్ బంకులు, జనసాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో టపాసులు కాల్చరాదన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాత్రి 8 నుండి 10 గంటల వరకు మాత్రమే టపాసులు కాల్చాలని తెలిపారు.దొంగతనాల పట్ల అప్రమత్తం: పండుగకు చాలామంది ఇళ్లకు తాళాలు వేసి బంధువుల ఇళ్లకు వెళ్తారని, ఇలాంటి సమయంలో దొంగతనాలు జరిగే అవకాశం ఉందని, కావున ఇంట్లో విలువైన బంగారం, డబ్బు, వస్తువులను జాగ్రత్తగా భద్రపరచుకోవాలన్నారు. ఇంటికి తాళం వేసిన ఫోటోలు, ప్రయాణ వివరాలను సోషల్ మీడియాలో పెట్టవద్దని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మండల వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఆసుపత్రులు, పాఠశాలల సమీపంలో శబ్దం వచ్చే టపాసులు కాల్చవద్దని కోరారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ మోతీరాం తెలిపారు. ప్రజలందరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు లేదా రుద్రంగి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని సూచించారు.

38వ డివిజన్‌లో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన

మనాలి ఠాగూర్




గోదావరిఖని, జనంసాక్షి :రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో భాగంగా ఇటీవల పంపిణీ చేసిన 1200 ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు ఇవ్వడం జరిగింది. 38వ డివిజన్ లో తొలి ఇందిరమ్మ ఇంటి భూమి పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ సతీమణి మనాలి టాగూర్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి భూమి పూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 38వ డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మనాలి టాగూర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని, ప్రతి పేదవాడికి సొంతింటి కలను నిజం చేయడమే ఎమ్మెల్యే లక్ష్యమని తెలిపారు. అసంపూర్ణంగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తిచేసి ఇటీవలే అర్హులైన పేదలకు ఇవ్వటం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగే ఏ పనులు అయినా సహించబోయేది లేదని, అదేవిధంగా ప్రజలకు ఉపయోగపడే, ప్రజాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాలు చేపడుతున్నామని, భవిష్యత్తులో కూడా ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎమ్మెల్యే నెరవేరుస్తారని తెలిపారు. డివిజన్ కార్పొరేటర్ నెలకంటి రాము మాట్లాడుతూ 38వ డివిజన్ లో 22 ప్రొసీడింగ్స్ ఇచ్చామని, ఇంకా కూడా అర్హులైన వాళ్లందర్నీ ఎంపిక చేసి వారికి కూడా త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా చూస్తామని తెలిపారు. 38వ డివిజన్ లో మెండ లింగయ్య స్వరూప దంపతులకు మంజూరైన ఇంటి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని మిగతా ఇండ్లు కూడా త్వరలోనే ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటరాజు, డివిజన్ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు, మాజీ కౌన్సిలర్ కవ్వంపల్లి కనక లక్ష్మీ, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రజిత, నేరెళ్ల రాజ్ కుమార్, కుమార్, వినోద్, కిషోర్, రాజ్ కుమార్,ఆవుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరిని బలిగొన్న మూఢనమ్మకం







భర్తకు దిష్టితీసిన సామగ్రిని చెరువులో కలిపేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీటమునిగి భార్య, ఆమె తండ్రి మృతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 6 (జనం సాక్షి)ఎవరి నమ్మకాలు వారివి. దిష్టి తీయడం అనేది చాలామంది ఇళ్లలో సాధారణంగా కనిపిస్తుంది. కాకపోతే జరుగకూడని ఘటనలు జరిగినప్పుడు మాత్రం అవన్నీ మూఢనమ్మకాలనే ప్రస్తావన ఎదురవుతుంది. మూఢనమ్మకాల కారణంగా ప్రమాదవశాత్తు నీటమునిగి తండ్రీ, కుమార్తెలు మృతి చెందిన ఘటనే కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో వెలుగుచూసింది. వివరాలు ఇలా ఉన్నాయి. లింగాయిపల్లి డబుల్ బెడ్రూమ్ కాలనీకి చెందిన సోమిశెట్టి మల్లేషం రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటికే పరిమితమయ్యాడు. అతనికి దిష్టి తీయించాలని కుటుంబ సభ్యులు భావించి ఓ భూతవైద్యుడిని సంప్రదించారు. భూతవైద్యుడు సూచించిన విధంగా భార్య రజిత (40), టేక్రియాల్‌కు చెందిన ఆమె తండ్రి సంకరి పెద్ద నర్సింలు (60) లు కలిసి గురువారం రాత్రి 9 గంటల ప్రాంతంలో నిమ్మకాయలు, కొబ్బరి కాయలు, పసుపు బియ్యం తదితర వస్తువులతో మల్లేషంకు దిష్టి తీశారు. దిష్టితీసిన సామగ్రిని నీటిలో కలిపేందుకు తండ్రీ, కుమార్తెలు సమీపంలోని కోటాల్‌పల్లి గ్రామ శివారులోని గోవిందకుంటకు వెళ్లారు. సామగ్రిని నీటిలో కలిపే క్రమంలో లోతు అంచనా వేయక ముందుగా రజిత ప్రమాదవశాత్తు నీటమునిగింది. ఆమెను కాపాడబోయిన తండ్రి నర్సయ్య కూడా నీట మునిగి గల్లంతయ్యాడు. తండ్రీ, కుమార్తెలు ఇంటికి తిరిగిరాకపోవడంతో అనమానం వచ్చిన కుటుంబ సభ్యులు, కాలనీవాసులు కుంట వద్దకు వెళ్లి చెరువులో గాలింపు చర్యలు చేపట్టారు. దేవునిపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాదాపు రాత్రి 11 గంటల ప్రాంతంలో రజిత మృతదేహం నీటిపై తేలింది. శుక్రవారం ఉదయం రెస్క్యూక బృందాలు, గ్రామస్తులు కలిసి నర్సయ్య మృతదేహాన్ని గుర్తించి వెలికి తీసి పోస్టుమార్టంకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రంజిత్ తెలిపారు. మృతురాలు రజితకు భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పెద్ద నర్సయ్యకు ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉండగా, జరిగిన ఘటనలో తండ్రితో కలిసి పెద్ద కుమార్తె రజిత మృతిచెందింది. దీంతో లింగాయిపల్లి, టేక్రియాల్ రెండు గ్రామాల్లోనూ విషాదఛాయలు అలముకున్నాయి.

జాతీయస్థాయి క్రికెట్ పోటీలకు పుటుకం సాయి చరణ్ ఎంపిక



గంగాధర సెప్టెంబర్ 06(జనంసాక్షి):మండల కేంద్రానికి చెందిన పుటుకం సాయి చరణ్ జాతీయస్థాయి అండర్-19 క్రికెట్ పోటీలకు ఎంపికైనట్లు బిఆర్ఎస్ నాయకుడు పుటుకం రవీంద్రనాథ్ ఠాగూర్ శుక్రవారం తెలిపారు. మహబూబ్ నగర్ జరిగిన రాష్ట్రస్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జట్టుకు కెప్టెన్ గా వ్యవహరించడంతోపాట ప్రతిభ కనబరచడంతో జాతీయ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. మధ్యప్రదేశ్ లోని గ్వాలియర్ లో ఈనెల 10వ తేదీన జరగనున్న జాతీయ స్థాయి అండర్-19 క్రికెట్ పోటీల్లో తెలంగాణ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన పుటుకం సాయి చరణ్ ను గంగాధర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, గంగాధర మండల ప్రజలు అభినందించారు. ఇక్కడ క్రీడాకారులు కోచ్ గంట విజయ్, డి శ్రీనువాస్,ఉపేందర్, లవ కుమార్, ప్రణయ్, శ్రీనివాస్, వివేక్, హేమంత్, శ్రీకాంత్, సీనియర్ క్రీడాకారులు అభినందించారు.

శ్రీగద గ్రామ శాఖ అధ్యక్షుడిగా కత్తుల చంద్రం

నియామకంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



గంభీరావుపేట, నవంబర్ 6 జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడిగా కత్తుల చంద్రం నియమితులయ్యారు. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చందం కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కత్తుల చంద్రం మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మల తిరుపతి గౌడ్, జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, చీటి ఉమేష్ రావు, మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం, మంత్రులు ఆది శ్రీనివాస్, పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, శ్రీ గద గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని చంద్రం పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, గ్రామ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

సిద్దులగుట్ట ఆలయ కమిటీ చైర్మన్‌గా మానుకొండూరు రవికుమార్



ఆర్మూర్,నవంబర్ 6(జనంసాక్షి):శ్రీ నవనాథ సిద్దేశ్వర సిద్దుల గుట్ట ఆలయ కమిటీ చైర్మన్ గా మానుకొండూరు రవికుమార్ ను నియమించినట్లు ప్రభుత్వ దేవాదాయ శాఖ నియమక ఉత్తర్వులను జారీ చేసింది.ఆలయ కమిటీలో ముఖ్య సలహాదారులుగా భారత్ గ్యాస్ సుమన్,కొడిగెల మల్లయ్య,బట్టు శంకర్, సలహాదారులుగా రామ గౌడ్ దున్నాల,పడకంటి గంగారెడ్డి ,చక్రవర్తి,డైరెక్టర్లుగా చరణ్ రెడ్డి,హజారి నితీష్, చందేశి శ్రీనివాస్,కొంతం మంజుల మురళిను నియమించారు.ఆలయ కమిటీ చైర్మన్,కార్యవర్గ ప్రమాణ స్వీకరణ 11వ తేదీన బుధవారం ఉదయం 11 గంటలకు అధికారిక బాధ్యతలను స్వీకరిస్తారు.ఈ సందర్భంగా ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి,పట్టణ అధ్యక్షుడు సాయిబాబా గౌడ్ కి చైర్మన్ గా నియామక పత్రం అందుకున్నందున కృతజ్ఞతలు తెలిపారు.

భూ భారతి లీసర్వేలో భాగంగా గ్రామాల సరిహద్దుల నిర్ధారణ

ఖుర్దులింగంపల్లి -- ఘనపురం గ్రామాల మధ్య సరిహద్దులపై సర్వే



గంభీరావుపేట, నవంబర్ 6, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న భూముల రీసర్వే ప్రక్రియలో భాగంగా గురువారం ఖుర్దులిం గంపల్లి గ్రామానికి, కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండల పరిధిలోని ఘనపురం గ్రామానికి మధ్య సరిహద్దుల నిర్ధారణ కోసం సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా మాచారెడ్డి మండల తహసీల్దార్, వారి సర్వే సిబ్బంది, అటవీ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో సరిహద్దులను పరిశీలించి సర్వే చేపట్టారు.ఈ కార్యక్రమంలో గంభీరావుపేట తహసీల్దార్ మారుతి రెడ్డితో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చౌక ధరల దుకాణాలు ప్రారంభం

సంతోషం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



పెద్ద కొడపగల్ నవంబర్ 06 (జనంసాక్షి): మండలంలోని చిన్న దేవిసింగ్ తండా, బూరుగుపల్లి, సముందర్ తాండ గ్రామాలలో శుక్రవారం నూతన చౌక ధరల దుకాణాలను తహశీల్దార్ రాజశేఖర్ స్థానిక సర్పంచులతో కలిసి ప్రారంభించారు. చిన్న దేవిసింగ్ తండా గ్రామం నుంచి వడ్లం గ్రామానికి సుమారు 15 కిలోమీటర్లు, సముందర్ తాండా, బూరుగుపల్లి గ్రామాల నుంచి అంజని గ్రామానికి నడుచుకుంటూ, ఆటోలలో వెళ్లి రేషన్ బియ్యం తెచ్చుకునే వారమని, ఎన్నో ఏళ్ల కల నేడు నెరవేరడంతో సంతోషంగా ఉందని ఆయా గ్రామస్తులు తెలిపారు. చౌక ధరల దుకాణాన్ని ప్రారంభించిన అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ పటేల్, సర్పంచ్లు హీర్ సింగ్, మారుతిరావు, హారిక, కాంగ్రెస్ మండల అధ్యక్షులు శామప్ప పటేల్, మాజీ అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు మల్లప్ప పటేల్, నారాయణరావు, జైరాం, మొగుల గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అనంతారంలో మండల యాదవ సంఘం

నూతన కార్యవర్గానికి ఘన సన్మానం



ఇల్లంతకుంట నవంబర్ 5 (జనంసాక్షి):అనంతారం గ్రామ యాదవ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన శ్రీకృష్ణ గోపాల మండల యాదవ సంఘం కార్యవర్గ సభ్యులను గురువారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఓరుపుల రాములు యాదవ్ మాట్లాడుతూ గ్రామాల్లో యాదవుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని, సంఘాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. మండలంలోని అన్ని గ్రామాల యాదవ బంధువులు ఐకమత్యంతో కలిసికట్టుగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షుడు మల్లేశం, ప్రధాన కార్యదర్శి అజయ్, కోశాధికారి రాజశేఖర్, కార్యదర్శి జుర్రు రాజయ్య, కార్యవర్గ సభ్యులు జక్కుల మహేందర్, నరిగే శ్రీనివాస్, అనంతారం యాదవ సంఘం అధ్యక్షుడు మల్యాల మల్లేశం, ఉపాధ్యక్షుడు ధారవేణి రాములు, ప్రధాన కార్యదర్శి జక్కుల మహేందర్, కార్యదర్శులు ధారవేణి మల్లేశం, బాలయ్య, జక్కుల రాములు, ఆంజయ్య, పరశు రాములు, మల్లేశంతో పాటు గ్రామ యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బోధనేతర నియామకాలు చేపట్టాలి



ముస్తాబాద్ నవంబర్ 6 (జనం సాక్షి)ముస్తాబాద్ మండల కేంద్రంలోని విద్యా వ్యవస్థలో రాను రాను ఉపాధ్యాయులు మరుమనసులుగా బోధనేతర పనులకే అంకితం అవుతున్నారని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు వాపోతున్నారు. రాష్ట్ర విద్యాశాఖ రోజుకు ఒక గూగుల్ ఫామ్, ఆన్లైన్ వర్క్, ఎండిఎం, ప్రశస్తు, బూట్ల కొలతలు, 18 రకాల రిజిస్టర్ల నిర్వహణ మరియు ప్రతిదానికి గూగుల్ మీట్ సమావేశాలు, మండల స్థాయిలో సమావేశాలు, జిల్లా స్థాయిలో సమావేశాలు అంటూ ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారు. ఈరోజు ముస్తాబాద్ మండల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేవోజు సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి లక్ష్మణ్, మండల అధ్యక్షులు తన్నీరు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి పోరండ్ల శ్రీనివాస్, జిల్లా బాధ్యులు క్యాదరి వెంకటేష్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ నూతన పాలకవర్గ తొలి సమావేశంలో నూతన భవన నిర్మాణానికి తీర్మానం



లింగంపేట్ నవంబర్ 6(జనం సాక్షి)శిథిల వ్యవస్థకు చేరుకున్న సింగిల్ విండో కార్యాలయ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం సింగిల్ విండో చైర్మన్ మణిగిరి నాగరాజు అధ్యక్షతనలో పాలగవర్గం సభ్యుల సమక్షంలో తీర్మానం చేశారు. లింగంపేట మండలంలోని శెట్టిపల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనం శిథిలా వ్యవస్థకు చేరుకుంది. నూతనంగా పాలకవర్గం సభ్యులు విండో చైర్మన్ అధ్యక్షతనలో సింగిల్ విండో కార్యాలయంలో మొదటి సమావేశాన్ని నిర్వహించారు.లింగంపేట మండలం శెట్టిపల్లి సంగారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తొలి సమావేశం చైర్మన్ మునిగిరి నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. సంఘానికి అందుబాటులో ఉన్న స్థలాన్ని పరిశీలించి, నూతన పీఏసీఎస్ భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ మేరకు స్థల పరిశీలన చేపట్టారు. రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు నూతన భవన నిర్మాణం అవసరమని చర్చించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో రైతుల సమస్యలు కొనుగోలు కేంద్రాల సదుపాయాలు తదితర అంశాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ మణిగిరి నాగరాజు మాట్లాడుతూ సింగిల్ విండో పరిధిలో రైతులకు సేవలందించేందుకు సింగిల్ విండో ఎప్పుడు సేవలందిస్తుందని సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురాలని ఆయన అన్నారు అందరికీ అందుబాటులో ఉండి అందరి సహకారంతో సింగిల్విండోను అభివృద్ధి దిశగా నడిపిద్దాం అన్నారు ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటి, కార్యదర్శి శ్రీనివాస్ డైరెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు

వెన్నంపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్

సుధాకర్ వెన్నంపల్లి సహకార సంఘం అధ్యక్షులు రవీందర్ గౌడ్



సైదాపూర్ నవంబర్ 6 (జనం సాక్షి) రైతులకు ధాన్యం విక్రయాల్లో ఇబ్బందులు ఎదురుకాకుండా, పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ సూచించారు. సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి,లస్మన్నపల్లి,ఎక్లాస్పూర్ గ్రామాలలో వెన్నంపల్లి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను శుక్రవారం చేర్మెన్ ప్రారంభించారు. వెన్నంపల్లి పిఎసిఎస్ చైర్మన్ పంతంగి రవీందర్ గౌడ్ కొనుగోలు కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి విక్రయించాలని సూచించారు.రైతులు పండించిన ధాన్యాన్ని విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ధాన్యం విక్రయ ప్రక్రియలో రైతులు నిబంధనలను పాటిస్తూ, కొనుగోలు కేంద్రాల సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. పంటను విక్రయించే సమయంలో రైతులకు అవసరమైన సహకారం అందించాలని ఐకేపీ సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు చాడ కొండల్ రెడ్డి సి ఇ ఓ మల్లారెడ్డి, సిబ్బంది భాస్కర్ రెడ్డి,సుశీల,అనిల్ రెడ్డి,కార్తీక్ రెడ్డి డైరెక్టర్లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే మా ధ్యేయం.. అక్రమాలకు తావులేదు

: అంకుశాపూర్ గ్రామ పాలకవర్గం



జమ్మికుంట, నవంబర్ 6 (జనం సాక్షి):గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం పనిచేస్తోందని రాజకీయ కక్షలతో అభివృద్ధి పనులను అడ్డుకునే ప్రయత్నం చేస్తే ఉపేక్షించేది లేదని జమ్మికుంట మండలంలోని అంకుశాపూర్ గ్రామ పాలకవర్గ ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు స్పష్టం చేశారు.గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పనులకు కొందరు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగిస్తున్నారని వారు పాత్రికేయుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీల్లో రోడ్ల మరమ్మతులు,డ్రైనేజీ ల నిర్మాణం కోసం గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేశామని వారు తెలిపారు. పరిసరాలు అపరిశుభ్రంగా మారి పిచ్చిమొక్కలు పెరగడంతో నివాస ప్రాంతాల్లోకి కొండచిలువలు, విషపురుగులు వస్తున్నాయని, దోమల బెడద నివారించేందుకు రోడ్లను శుభ్రం చేయిస్తుంటే సిబ్బందిపై కొందరు బెదిరింపులకు దిగుతున్నారని ఆరోపించారు.పనులకు ఆటంకం కలిగించవద్దని ముందుగానే సమాచారం ఇచ్చినా కొందరు కాలనీవాసులు తమ కుటుంబ సభ్యులను, బంధువులను అడ్డంపెట్టి వాగ్వివాదానికి దిగుతూ సర్పంచ్, ఉపసర్పంచ్లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు.గ్రామంలోని ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని,ఆ స్థలంలో పేదల ప్రయోజనార్థం లేదా కమ్యూనిటీ హాల్, శివాలయ నిర్మాణం చేపట్టేందుకు గ్రామస్తులు,దాతల సహకారంతో సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. పంచాయతీ విధులను అడ్డుకుంటూ దుర్భాషలాడిన వారిపై,నిరాధార ఆరోపణలతో పరువు నష్టం కలిగించేలా ప్రవర్తించిన వ్యక్తులపై ఎంపీడీవో,ఆర్డీవో, జిల్లా కలెక్టర్లకు లిఖితపూర్వకంగా మెమోరాండం సమర్పించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కవిడే కుమారస్వామి,ఉపసర్పంచ్ కడిపికొండ కొండల్ రెడ్డి, వార్డు సభ్యులు రవీందర్,రమేష్,అనిత,స్వరూప, రవి,సుగుణ,రజిత,మాజీ సర్పంచులు కోమల్ రెడ్డి, శంకర్రావు,సంపత్ రావు,మాజీ ఉపసర్పంచులు సోముల శ్రీనివాస్,చెల్పూరి రాములు,కడిపికొండ తిరుపతిరెడ్డి,అశోక్ రెడ్డిలతో పాటు గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన వొడితల ప్రణవ్



హుజూరాబాద్, నవంబర్ 6 (జనం సాక్షి) :హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులతో నేరుగా మాట్లాడి వివరాలు తీసుకున్నారు. హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం నలుమూలల నుండి పెద్దఎత్తున వైద్యసేవల కోసం వస్తారని వారికి అండగా,భరోసా ఇవ్వడానికి ఆసుపత్రికి వచ్చామని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యానికి పెద్దపేట వేస్తున్నామని,దానికి తగ్గట్టుగా నిధులు మంజూరు చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా రోగులు పలు సమస్యలు ప్రణవ్ దృష్టికి రాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు.ఆసుపత్రి విషయంలో ఇప్పటికే జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓ కు మాట్లాడడం జరిగిందని, ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు పాల్గొన్నారు.

రూ.10 లక్షలతో మంచినీటి బావి పునరుద్ధరణ

ప్రారంభించిన నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, సర్పంచ్ విమల



గంభీరావుపేట, నవంబర్ 6, జనం సాక్షి:రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం గజసింగవరం గ్రామంలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే కేటీఆర్ సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో పునరుద్ధరించిన మంచినీటి బావిని శుక్రవారం నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, గ్రామ సర్పంచ్ ఉమ్మారెడ్డి విమల ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు బావిని పునరుద్ధరించినట్లు తెలిపారు. గ్రామస్తులు ఈ కార్యక్రమం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

కుర్నాపల్లి గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

45 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభం



ఎడపల్లి, నవంబర్ 6 (జనంసాక్షి) : కుర్నాపల్లి గ్రామంలోని 45వ కెనాల్ పూడికతీత, విస్తరణ పనులను సర్పంచ్ పరిగె సాయిలు ప్రారంభించారు. గ్రామంలో సాగునీటి సౌకర్యం మెరుగుపడటంతో పాటు, నీటి ప్రవాహానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేలా ఈ పనులు చేపట్టడం జరిగింది. గ్రామ సర్పంచ్ శ్రీ పరిగే సాయిలు గారి ఆధ్వర్యంలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ పరిగె సాయిలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామస్వామి, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, ఉమామహేశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చంద్ర శేఖర రెడ్డి, రాజా గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను

సన్మానించిన మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు



ఎడపల్లి, నవంబర్ 6 (జనంసాక్షి) : .మున్నూరు కాపు సంఘం ఆత్మగౌరవ భవన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌ను పలువురు మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మున్నూరు కాపు సామాజిక వర్గం ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ రావు, గాలి అనిల్ కుమార్, కొలగాని మహేష్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్‌తో ఎమ్మెల్యే భేటీ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 జనం సాక్షి: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో భేటీ అయ్యారు. ఆయా శాఖల వారిగా కొనసాగుతున్న పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రధానంగా ఆర్‌అండ్ బీ, పబ్లిక్ హెల్త్, కార్పొరేషన్, మహిళా శిశు సంక్షేమ శాఖ తదితర ఉన్నతాధికారులతో ఆయా పనుల పురోగతి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో శాశ్వత భవనాలు, రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి రోడ్డు పనులు, కళాభారతి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల కు స్థలసేకరణ తదితర అంశాలపై చర్చించడం జరిగింది.



ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతాంగానికి బాసటగా నిలువాలి

బ్యాంకర్లతో సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 06 జనం సాక్షి: ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో జిల్లా రైతాంగానికి బ్యాంకర్లు బాసటగా నిలువాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశం జరిగింది. ఎల్ నినో వల్ల తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న నేపథ్యంలో పంట రుణాల రీషెడ్యూల్, రైతులకు బ్యాంకుల ద్వారా అందించాల్సిన ఆర్థిక సహాయంపై ఈ సమావేశంలో చర్చించారు. ఎస్.ఎల్.బీ.సీ జారీ చేసిన తాజా మార్గదర్శకాల మేరకు జిల్లా రైతాంగానికి ప్రయోజనం చేకూరేలా బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. వ్యవసాయమే ప్రధాన ఆధారంగా ఉన్న నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుత ప్రతికూల పరిస్థితుల్లో రైతులకు బ్యాంకర్లు బాసటగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బ్యాంకర్లతో సమన్వయము పెంపొందించుకుని అర్హులైన రైతులకు సకాలంలో రుణాల రీషెడ్యూల్, కొత్త రుణాల పంపిణీ, అవసరమైన సహకారం అందేలా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంచే గుర్తించబడిన జిల్లాలోని 18 సాధారణ కరువు ప్రభావిత మండలాల్లో అర్హులైన రైతులకు పంట రుణాలను ఎస్.ఎల్.బీ.సీ మార్గదర్శకాల ప్రకారం రీషెడ్యూల్ చేసి, 12 నెలల మారటోరియం కల్పించాలని కలెక్టర్ బ్యాంకర్లను ఆదేశించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో రైతులకు కొత్తగా పంట రుణాలు సకాలంలో అందజేసి, వారికి అండగా నిలవాలని సూచించారు. వర్షాభావం దృష్ట్యా యాసంగిలో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలు మాత్రమే సాగు చేయాలని రైతులకు సూచించడం జరిగిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పరికి ప్రత్యామ్నాయంగా ఇతర అనువైన పంటలను సాగు చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు పంట రుణాల రూపంలో ఆర్థిక వెసులుబాటు కల్పించాలన్నారు. పశువుల మేత అవసరాలను దృష్టిలో ఉంచుకుని పశుగ్రాస పంటల సాగును చేపట్టేందుకు ముందుకు వచ్చే వారికి కూడా రుణాలు అందిస్తూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. దీనివల్ల పాడి పశువుల ద్వారా రైతులు కరువు ప్రభావం నుండి కొంతవరకు బయటపడేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ప్రభుత్వం సాధారణ కరువు ప్రాంతాలుగా గుర్తించిన జిల్లాలోని 18 మండలాలకే పరిమితం కాకుండా, ఇతర మండలాల్లో కూడా కరువు ప్రభావానికి గురైన రైతులు ఉన్నట్లయితే, వ్యవసాయ శాఖ అధికారులు వారిని గుర్తించి వివరాలు సమర్పించిన పక్షంలో, నిబంధనల ప్రకారం వారికి కూడా రుణాల రీషెడ్యూల్ ప్రయోజనాలు వర్తించేలా బ్యాంకర్లు చొరవ చూపాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ఆర్.బీ.ఐ ప్రతినిధి రాములు, నాబార్డు డీ.డీ.ఎం ప్రవీణ్, జిల్లా వ్యవసాయ అధికారి వీరస్వామి, వ్యవసాయ శాఖ ఏడీ వీరస్వామి, లీడ్ బ్యాంక్ మేనేజర్ కే.రాజు, అన్ని బ్యాంకుల జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ ఎదుటే కత్తుల దాడి

ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వ్యక్తిపై ముగ్గురి కిరాతకం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 6 జనం సాక్షి: మాక్లూర్ మండలంలోని దాస్ నగర్ పోలీస్ స్టేషన్ ఎదుట శుక్రవారం చోటు చేసుకున్న కత్తిపోట్ల ఘటన తీవ్ర కలకలం సృష్టించింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ ఆవరణలోనే ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వ్యక్తిపై కత్తులతో దాడి జరగడం శాంతిభద్రతల పరిస్థితిపై ఆందోళన కలిగిస్తోంది. చట్టంపై భయం లేకుండా కత్తులతో దాడులకు తెగబడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది.నగర శివారులోని మాణిక్ బండర్ గ్రామానికి చెందిన వినయ్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఆయనకు సంబంధించిన భూమిని మార్కెట్ ధరకు కాకుండా తక్కువ ధరకు విక్రయించాలని పొరుగువారు కోరినట్లు సమాచారం. ఈ విషయమై శుక్రవారం ఉదయం ఓ యువకుడు వినయ్ ఇంటి వద్దకు వెళ్లి గొడవకు దిగినట్లు తెలిసింది. భూమి విషయంలో మొదలైన వివాదం మాటామాటా పెరిగి ఘర్షణకు దారితీసినట్లు సమాచారం.ఈ క్రమంలో సమస్యకు పోలీసుల ద్వారా పరిష్కారం లభిస్తుందనే ఆశతో వినయ్ ఫిర్యాదు చేసేందుకు దాస్ నగర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. అయితే కారు దిగి పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లే సమయంలో అదే గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు అతనిపై కత్తులతో దాడికి పాల్పడినట్లు తెలిసింది. ఈ దాడిలో వినయ్ శరీరంపై నాలుగు చోట్ల కత్తిపోట్లు తగిలాయి. బాధితుడి ఆర్తనాదాలు విన్న పోలీసులు వెంటనే బయటకు వచ్చి దాడి చేసిన వారి నుంచి అతడిని రక్షించి చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దాడికి పాల్పడిన ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఘటన విషయం తెలుసుకున్న గ్రామస్థులు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడంతో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని నిందితులు గుర్తించాలి.భూ వివాదాలు, ఆస్తి తగాదాలు ఏవైనా ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లోనే పరిష్కరించుకోవాలి తప్ప కత్తులతో దాడులకు దిగడం హేయమైన చర్య. పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వ్యక్తిపైనే దాడి జరగడం అత్యంత ఆందోళనకరం. ఈ ఘటనపై నార్త్ రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాస్ స్పందిస్తూ ప్లాట్ వివాదం నేపథ్యంలో ఘర్షణ జరిగి కత్తిపోట్లు చోటు చేసుకున్నాయని తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి, సీసీటీవీ ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలు సేకరించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. నేరం రుజువైతే నిందితులకు తగిన శిక్ష పడేలా న్యాయ ప్రక్రియ వేగంగా సాగాలి. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు శాఖ పటిష్ఠ చర్యలు చేపట్టాలి. చట్టం ముందు ఎవరూ అతీతులు కారు.కత్తికి సమాధానం చట్టమే కావాలని ప్రజలు కోరుతున్నారు.

నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు

సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి నవంబర్ 06 జనం సాక్షి: జిల్లాలోని వివిధ క్వారీల నుండి నిబంధనలకు అనుగుణంగానే ఇసుక రవాణాకు అనుమతించడం జరుగుతోందని, ఈ విషయంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలు జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి ఇసుక సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, మైనింగ్, ఇంజినీరింగ్ తదితర శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇసుక రీచ్ లను క్రమం తప్పకుండా తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ ద్వారా ఇసుక కేటాయింపులు జరగాలని, ఇసుక రవాణా విషయంలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత శాఖల అధికారులదేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను తూచ తప్పకుండా అమలయ్యేలా చూడాలని, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేస్తూ అక్రమాలకు తావు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలన్నారు. ఈ సందర్భంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్, జవహర్ నవోదయ విద్యాలయం భవన సముదాయాల నిర్మాణాలకు అవసరమైన ఇసుక నిల్వలను నిర్దేశిత ఇసుక రీచ్ ల నుండి తరలించేందుకు అనుమతించినందున ఆటంకాలు లేకుండా చూడాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియ, డీఆర్ఓ గీత, నిజామాబాద్, బోధన్ ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, విజయ కుమారి, మైనింగ్ అధికారి బాలు, రెవెన్యూ, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు పాల్గొన్నారు.